మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | గురువారం | 30.04.2026 | సంపుటి : 01 | సంచిక : 114 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | THURSDAY | 30.04.2026 | Volume : 01 | Issue : 114 | Pages : 12 | Cost : 2/- |





## కాళేశ్వరంలో మే 21 నుంచి
# పుష్కరాలు

### కొండా సురేఖ, శ్రీధర్ బాబు సమీక్ష సమావేశం

- ఏర్పాట్లు వేగవంతం.
- సరస్వతీ అంత్య పుష్కరాలపై మంత్రులు సమీక్ష.
- భక్తులకు పూర్తి సౌకర్యాలపై దృష్టి.




**హైదరాబాద్, ఏప్రిల్ 29:** రాష్ట్రంలో జరగనున్న సరస్వతీ అంత్య పుష్కరాల ఏర్పాట్లపై మంత్రి కొండా సురేఖ, మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో పుష్కరాల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను అధికారులు వివరించారు. మే 21 నుంచి జూన్ 1 వరకు కాళేశ్వరంలో 12 రోజుల పాటు పుష్కరాలు నిర్వహించనున్న నేపథ్యంలో, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని - మిగతా 2 లో...

# ఉద్యోగుల బకాయిలకు 1000 కోట్లు విడుదల

- సంక్షేమంపై ప్రభుత్వ దృష్టి
- భట్టి విక్రమార్క ఆదేశాలతో నిధుల పెంపు
- రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిల క్లియరెన్స్
- మెడికల్ బిల్లుల చెల్లింపులకు ప్రాధాన్యం



**హైదరాబాద్, ఏప్రిల్ 29:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఉద్యోగుల పెండింగ్ బకాయిల కోసం ₹1000 కోట్ల నిధులను విడుదల చేసింది. గతంలో ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల ప్రకారం నెలకు ₹700 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ హామీని మార్చి 2026 వరకు క్రమంగా అమలు చేసిన ప్రభుత్వం, ఇప్పుడు ఉద్యోగుల - మిగతా 2 లో...

## డీపీఆర్ఓకు గవర్నర్ ప్రెస్ సెక్రటరీ అభినందనలు



జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఏడుకొండలు ఇటీవల బాధ్యతలు స్వీకరించగా.. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీపీఆర్ఓ ఏడుకొండలుకు గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు.




# తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి

- నాగర్‌కర్నూల్‌లో రైతుల రాస్తారోకో
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన
- వర్షాలతో ధాన్యం తడిసి రైతులకు నష్టం
- వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్





2


## మంత్రి సీతక్కకు ఉత్తమ సేవా పురస్కారం

- ప్రజాసేవకు గుర్తింపుగా ఘన సత్కారం
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అవార్డు ప్రదానం



02

## పదో తరగతి సప్లిమెంటరీ షెడ్యూల్ విడుదల



02

# మంత్రి పదవిపై స్పష్టత

- నామినేటెడ్ పోస్టులపై ఆశలు: కోదండరాం
- మంత్రి పదవి అడగలేదని వ్యాఖ్య
- ప్రభుత్వంలో భాగస్వామ్యం కోరుతున్నట్టు వెల్లడి
- కేసీఆర్ పాలనపై విమర్శలు

02



## పదో తరగతి ఫలితాలు విడుదల
## 95.15 శాతం ఉత్తీర్ణత

## బీఆర్ఎస్ ఎన్నారై
# కమిటీల రద్దు

- ప్రక్షాళన దిశగా కీలక అడుగు
- క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి వ్యూహాత్మక నిర్ణయం
- సమగ్ర సభ్యత్వ నమోదు తర్వాతే కొత్త కమిటీల ఏర్పాటు
- అంతర్జాతీయ స్థాయిలో పార్టీకి కొత్త ఉత్సాహం లక్ష్యం

02



# క్రమశిక్షణ తప్పితే సహించేది లేదు

- చంద్రబాబు హెచ్చరిక
- అహంకారానికి తావివ్వొద్దని నేతలకు సూచన
- మిత్రపక్షాలతో సమన్వయం తప్పనిసరి
- ప్రతిపక్షంపై తీవ్ర విమర్శలు

2



# తెలంగాణ జన సమితి నాలుగో ఆవిర్భావ దినోత్సవం

- పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలి
- మాదాసు శ్రీనివాసరావు



**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి ఏప్రిల్ 29:** నేలకొండపల్లి కేంద్రంలో తెలంగాణ జన సమితి నాలుగో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.జిల్లాలోని ప్రతి గ్రామంలో తెలంగాణ జన సమితిని విస్తరించేందుకు మండల, గ్రామ స్థాయి నాయకత్వం కృషి చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకొని, ప్రజల మధ్య ఉండే నాయకత్వాన్ని పెంపొందించాలని సూచించారు.మే 12న హైదరాబాద్‌లో జరగనున్న పార్టీ ప్లీనరీ సమావేశానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగితే గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలపడుతుందని తెలిపారు.తెలంగాణ ఉద్యమం కోసం కష్టపడ్డ కార్యకర్తలను పార్టీ ఎప్పటికీ మరవదని, వారి సేవలను గుర్తిస్తూ వారికి అండగా నిలుస్తుందని మాదాసు శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మందటి వెంకటేశ్వర్లు, తీగ రాములు, అమ్మటు వెంకటేశ్వర్లు, బోయిన రామనాథం తదితరులు పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యకర్తల నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# ప్రజల గడప వద్దకే పరిపాలన -- సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి










**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి ప్రజల సమస్యలను వారి గడప వద్దనే పరిష్కరించడం ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.బుధవారం కూసుమంచి మండలం పాలేరు గ్రామం లోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశలను గత పాలకులు విస్మరించడంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారులు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించేలా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.గతంలో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగినా సమస్యలు పరిష్కారం కాలేదని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అధికారులను ప్రజల వద్దకు పంపించి దరఖాస్తులు స్వీకరించి సమస్యలు పరిష్కరించామని అన్నారు. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తైన సందర్భంగా మరోసారి 99 రోజుల ప్రజా ప్రగతి ప్రణాళికను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్ పరిధిలో 10 నుంచి 13 గ్రామ పంచాయతీలను చేర్చి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. మూడు నెలల్లో న్యాయబద్ధమైన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించామని, ప్రతి దరఖాస్తుపై జవాబుదారీతనంతో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, నిర్మాణ పురోగతిని బట్టి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు జమ చేయడం వల్ల ప్రభుత్వంపై విశ్వాసం పెరగడంతో ప్రజా దర్బార్‌లో వచ్చే దరఖాస్తులలో ఎక్కువ శాతం ఇందిరమ్మ ఇండ్ల కోసమే ఉంటున్నాయని తెలిపారు.ధరణి వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను భూభారతి ద్వారా పరిష్కరించామని, సాదా బైనామా దరఖాస్తులను కూడా నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని మంత్రి స్పష్టం చేశారు.భూ సేకరణలో వచ్చిన సమస్యలను కూడా పరిష్కరిస్తూ, పెండింగ్ అంశాలను వారం రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో భూ సర్వే చేపడుతున్నామని, రిజిస్ట్రేషన్ సమయంలో తప్పనిసరిగా సర్వే చేసి మ్యాప్ నమోదు చేసే విధానం అమలు చేస్తున్నామని చెప్పారు.మనిషికి ఆధార్ కార్డు లాగా ప్రతి భూమికి ప్రత్యేకంగా భూధార్ నెంబర్ ఇచ్చే వ్యవస్థను ప్రవేశపెడుతున్నామని, పైలట్ ప్రాజెక్టుగా కొన్ని మండలాల్లో అమలు చేస్తున్నామని, కూసుమంచి మండలంలో కూడా అమలు జరుగుతుందని తెలిపారు.అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో పాలేరు నియోజక వర్గం ముందుంటుందని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా వరి, మొక్కజొన్న పంటలను పెద్ద ఎత్తున రైతులు పండించారని, వాటిని కనీస మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, పంటకు సంబంధించిన చెల్లింపులను రికార్డు సమయంలో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు.మే 4న ఖమ్మంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, 80కి పైగా కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ కూసుమంచి మండలంలోని మొదటి క్లస్టర్ పరిధిలో నేడు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను స్వీకరించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటుందని చెప్పారు.ప్రజల గడప వద్దకే పరిపాలన తీసుకు రావడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తుపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. దరఖాస్తుల్లో సంపూర్ణ కాంటాక్ట్ వివరాలు ఇవ్వాలని ప్రజలకు సూచించారు.అనంతరం మే 4న జరిగే మెగా జాబ్ మేళా పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మంథని వ్యాపార అభివృద్ధి కోసమే రోడ్డు నిర్మాణం

- ప్రతిపక్షానివి నిరాధార విమర్శలు.
- రైతులను ముంచిన ఘనత గత ప్రభుత్వానిదే.
- కాంగ్రెస్ నాయకుడు సెగ్గం రాజేష్.



**మంథని,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 29:** మంథని పట్టణాన్ని వ్యాపార కేంద్రంగా మార్చే లక్ష్యంతోనే ప్రభుత్వం రోడ్డు నిర్మాణ పనులను చేపట్టిందని కాంగ్రెస్ నాయకుడు సెగ్గం రాజేష్ స్పష్టం చేశారు.బుధవారం మంథని గంగా నది ఒడ్డున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రోడ్డు విస్తరణ ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, పట్టణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన వివరించారు.

**రైతుల రక్తం తాగింది మీరు.. న్యాయం చేస్తోంది కాంగ్రెస్ పార్టీ..**

గత ప్రభుత్వ తీరుపై సెగ్గం రాజేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రైతులను నిలువునా ముంచిన ఘనత మీదే.తక్కువ పరిహారం ఇచ్చి అర్ధరాత్రి వేళ మెగా కంపెనీ పేరిట రిజిస్ట్రేషన్లు చేయించి రైతుల కడుపు కొట్టారని విమర్శించారు.దానికి భిన్నంగా ప్రస్తుత ప్రభుత్వం రోడ్డు నిర్మాణం కోసం భూములు ఇస్తున్న రైతులకు మార్కెట్ విలువ కంటే ఎనిమిది,పది రెట్లు ఎక్కువ పరిహారం చెల్లిస్తోందని ఆయన గుర్తు చేశారు.గంగ నదిపై నిర్మిస్తున్న బ్రిడ్జి, నూతన రోడ్డు పూర్తయితే మంథని పట్టణం వ్యాపార పరంగా అద్భుతమైన అభివృద్ధిని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**ఒకరి లాభం.... అందరి ప్రగతి...**

రోడ్డు నిర్మాణం వల్ల ఒకరు లాభ పడితే మరొకరికి నష్టం జరుగుతుందనే దుష్ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు.అభివృద్ధి అనేది అందరి కోసం జరుగుతోందని,మొత్తం పట్టణ ప్రగతిని దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు.

**నిరాధార విమర్శలు చేస్తే ఊరుకోము.......**

ప్రతిపక్షాలకు రాజేష్ గట్టి హెచ్చరిక జారీ చేశారు.ప్రజా ప్రయోజనాల కోసం ప్రతిపక్షం ఇచ్చే ఏ మంచి సూచననైనా ప్రభుత్వం స్వాగతిస్తుంది. కానీ,అదే పనిగా నిరాధార విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.మంథని పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రగతి చక్రం ఆగదని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మూల పురుషోత్తంరెడ్డి,నరేడ్ల ఓదెలు,మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, పెరవేనీ లింగయ్య యాదవ్, వేల్పుల రాజు,పాపారావు, ఐలీ శ్రీనివాస్,ఆకుల శ్రీనివాస్,మంథని రాకేష్, పెంటరీ రాజు,కాశిపేట బాపూ,ఉదరీ ఓదెలు, డిగంబర్,ఉట్ల అనిల్ రెడ్డి దొనగోర్ల శ్రీనివాస్,గోవిందుల రమేష్,ఇందారపు అనిల్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడులను రద్దు చేసేవరకు పోరాటం

- సమ సమాజ నిర్మాణమే ఏఐటియుసి లక్ష్యం.
- అంతర్జాతీయ కార్మిక దినం మేడేను ఘనంగా నిర్వహించాలి
- ఏఐటీయూసీ పిలుపు




**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 29** నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు కార్మికులు పోరాడాలని. దోపిడి రహిత సమాజాన్ని నిర్మించడమే ఏఐటీయూసీ లక్ష్మని. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బెజ్జం రమేష్ కార్మికులను కోరారు. గరిడేపల్లి మండల కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ పని భద్రత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మే ఒకటవ తారీఖున జరిగే మేడే కార్యక్రమంలో ఏఐటియుసి,అనుబంధ భవన నిర్మాణ కార్మికులు,ఇతర కార్మికులు అందరూ పాల్గొని ఘనంగా నిర్వహించాలని ఆయన కార్మిక లోకాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎడవల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పెద్ద మస్తాన్,ఆనంద రావు, నెమిలి వీరయ్య, మాచర్ల రవి, తిరుపతయ్య,సతీష్ పిట్టా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# వేసవికాలం దృష్టిలో పెట్టుకుని పనులు త్వరగా ముగించుకోవాలి



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 29:** ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న ఉపాధి కూలీలు వేసవికాలం దృష్టిలో పెట్టుకుని పనులు త్వరగా ముగించు కోవాలని గారకుంటతండ గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ అన్నారు. బుధవారం ఉపాధి పని చేపడుతున్న ప్రదేశానికి వెళ్లి కూలీలకు మంచి నీరు అందజేశారు. ప్రతి ఒక్కరూ ఉదయం 06గంటల నుంచి 10గంటల వరకు పనులు చేసుకోవాలని, అలాగే పనుల విషయంలో ఫీల్డ్ అసిస్టెంట్ మరియు మెట్ లకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, వార్డు సభ్యులు జలేంధర్, మెట్ వీరునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ )
- బూర్గంపహాడ్ మండల కార్యదర్శి సపకం. నాగేశ్వరరావు



**బూర్గంపాడు/ మండలం /ప్రజావాణి/ ఏప్రిల్ 29 :** ప్రపంచ కార్మిక దినోత్సవం ( మే డే) ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )బూర్గంపాడు మండల కార్యదర్శి సపకం. నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం బూర్గంపాడు లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.శుక్రవారం 141వ మే డే ఉత్సవాలను మండలంలోని అన్ని శాఖల కార్యదర్శులు , కార్యకర్తలు మరియు కార్మికులు సంయుక్తంగా అందరు కలిసి పతాకావిష్కరణ జరపాలని కోరారు అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు 8 ఎనిమిది గంటల పని దినాల కొరకు పోరాడి అమరత్వం పొందిన అట్టి కార్మికుల రక్తంతో తడిసి ఎరుపెక్కిన అరుణ పతకన్ని అందిపుచ్చుకున్న కార్మిక వర్గం నాటి నుండి ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే పిలుపుతో మే డే నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్మిక మరియు అమరవీరుల ఆశయాల సాధనకై కార్యకర్తలు,కార్మికులు మరియు కర్షకులు ఎర్రజెండాను ఎగరవేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు మండల సీనియర్ నాయకులు బర్ల వెంకటేశ్వర్లు , సొల్లు పుల్లయ్య , భూక్య. నాగేశ్వరరావు , కుంజ నాగరాజు , సింగబోయిన. వెంకటేశ్వర్లు (అలియాస్ దునియా ) , సోయం. విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు

# కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్న రైడర్స్ యూత్ వారికి టీ షర్ట్ బహుకరణ

- బచ్చలకూరి కృష్ణ ప్రసాద్



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 29** గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామంలో, గ్రామస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్న రైడర్స్ యూత్ వారికి బచ్చలకూరి కృష్ణ ప్రసాద్ మరియు అమరవరపు నరేష్ (11 వ వార్డు నెంబర్) కలిసి టీ షర్ట్ బహూకరించారు.ఈ సందర్భంగా వారు కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత, వేగం పై జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి

- ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు
- గడువులోపు ఇల్లు నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశాలు





**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 29):** అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం రోజు సమగ్రంగా పరిశీలించారు. గ్రామంలో మొత్తం 46 ఇళ్లకు అనుమతులు మంజూరు కాగా, అందులో 13 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని సంబంధిత అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పెంట్ల గ్రామంలో తాటి లక్ష్మి లబ్ధిదారుల ఇళ్లను ప్రత్యక్షంగా సందర్శించి నిర్మాణ నాణ్యత, పనుల పురోగతిని సవివరంగా పరిశీలించారు. లబ్ధిదారుతో నేరుగా మాట్లాడి ఇప్పటివరకు జరిగిన వ్యయం, ప్రభుత్వం నుండి విడుదలైన నిధులు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ స్వర్ణ, ఎంపీడీవో మహాలక్ష్మి, ఎంపీఓ షబానా, అగ్రికల్చర్ ఆఫీసర్ అనూష తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం మండల అధ్యక్షుడుగా మల్లేష్ యాదవ్



**మన ప్రజావాణి/ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా రాగట్లపల్లె గ్రామానికి చెందిన మందాటి మల్లేష్ యాదవ్ ను నియమిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు ఏటి యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలంలో యాదవుల సంక్షేమ కోసం కృషి చేయాలని ఆయన మల్లేష్ యాదవ్ కు సూచించారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ మండలంలో యాదవులు ఎదుర్కొంటున్న ఇలాంటి సమస్యలైన తన దృష్టికి తీసుకురావాలని యాదవుల సంక్షేమం కోసం ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి గొర్రెలు మేకల పెంపకానికి అందేలా అదే విధంగా సామూహిక గొర్రెల షెడ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు.ఏటి యాదవ్ వెంట రాగట్లపల్లె మాజీ ఉపసర్పంచ్ మందాటి సతీష్ యాదవ్,మానుక సురేష్ యాదవ్,ఉప సర్పంచ్ మందాటి రాము యాదవ్,కాంగ్రెస్ నాయకులు మందాటి లక్ష్మణ్,మందాటి నాగరాజు యాదవ్,మందాటి అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోని చెంచు గిరిజనులకు ఉచిత స్పర్శదర్శనం




**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 29 (ప్రజావాణి ):**ప్రతీ నెలలోనూ ఒకరోజున చెంచుగిరిజనులకు ప్రత్యేకంగా ఉచిత స్పర్శదర్శనం కల్పించాలని నిర్ణయించడం జరిగింది. గత డిసెంబరు నెలలో (30. 12.2025) ముక్కోటి ఏకాదశి రోజున ఈ కార్యక్రమం ప్రారంభించబడింది.ప్రతీ నెలలో కూడా చివరి బుధవారం రోజున చెంచు గిరిజన భక్తులకు ఈ ఉచిత స్పర్శదర్శనాన్ని కల్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా ఈ రోజు (29.03.2026) చెంచు భక్తులకు శ్రీస్వామివార్ల స్పర్శ దర్శనం ఉచితంగా దర్శించుకున్నారు. చెంచు గిరిజనులు ఈ రోజు స్వామివార్ల స్పర్శదర్శనం, అమ్మవారిని దర్శించుకోవడంజరిగింది.అదేవిధంగా దర్శనానంతరం చెంచు భక్తులందరికీ దేవ స్థాన అన్నపూర్ణా ప్రసాదవితరణ భవనంలో అన్నప్రసాదాలు ఏర్పాటు చేయబడ్డాయి.ఈ రోజు ఉదయం చెంచుగిరిజన భక్తులు సంప్రదాయబద్ధంగా తప్పెట వాయిద్యాలతో, చెంచు నృత్యాలతో దర్శనానికి విచ్చేశారు.ఉమారామలింగేశ్వరస్వామిఆలయంవద్ద ప్రజాసంబంధాలఅధికారి,సంబంధిత సిబ్బంది ఆహ్వానం పలికారు.శ్రీస్వామివారి ఉచిత స్పర్శదర్శనానికి చెంచుగిరిజన భక్తుల ను ఎంపిక చేయడంలో స్థానిక ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి వారి సహకారాన్ని తీసుకోవడం జరిగింది

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 29( ప్రజావాణి):**లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (29.04.2026) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది.కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితి రోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించ బడుతున్నాయి ఈ ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాల తోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహిం చబడింది.తరువాతస్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.భక్తులు శ్రీశైల మహాక్షేత్రా న్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు.చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# బిఆర్ఎస్ నాయకుడు ఒంటెద్దు నరసింహారెడ్డి పై కేసు నమోదు చేయాలి



**చిలుకూరు ఏప్రిల్ 29(ప్రజావాణి):** భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ నాయకుడు ఒంటెద్దు నరసింహారెడ్డి పై అనుచిత వాక్యాలు అసత్య ప్రచారం చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిలుకూరు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ హనుమానాయక్ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొల్లు పులమ్మ నాగయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యడవల్లి పుల్లారావు,గ్రామ శాఖ అధ్యక్షుడు,షేక్ సోశీదుమియా, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నూకపంగు మణికంఠ, భద్రం రాజు పిచ్చయ్య, అమృనాయక్,వంగూరి రమేష్, సుల్తానీ అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి గణపతి దగ్గర చెంచు గిరిజనులకు స్థలాలను కేటాయించాలి చెంచు గిరిజన కుటుంబాలను ఆదుకోవాలి ఎఫ్ డి ఓ గారికి వినతి పత్రం ఇచ్చిన టెస్ట్ బోర్డు నెంబర్ గుండ్ల గంగమ్మ



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 29 (ప్రజావాణి)** శ్రీశైలం నియోజకవర్గం లో స్థానిక ఫారెస్ట్ గెస్ట్ హౌస్ నందు ఫీల్ డైరెక్టర్ ఎఫ్ డి ఓ కు శ్రీశైలం టెస్ట్ బోర్డ్ నెంబర్ గుండ్ల గంగమ్మ. ఆయన కలసి వినతి పత్రం ఇచ్చి వారు ఆయనతో మాట్లాడుతూ శ్రీశైలం పరిధిలో సాక్షి గణపతి దగ్గర గతంలో డిఎఫ్ సబ్ డియ్యపు చైతన్య కుమార్ రెడ్డి గారు మా చెంచులకు సాక్షి గణపతి దగ్గర వ్యాపారాలు చేసుకునేందుకు చెంచు. చుంచు గిరిజన మాకు స్థలం కేటాయించారని. చెంచులకు కాకుండా ఇతరులకు స్థలాలు కేటాయిస్తున్నారని.. ఫారెస్ట్ ఉన్నత అధికారులు ఫారెస్ట్ పరిధిలో స్థలాలు కేటాయింపుగాని లేదు ఉద్యోగాలు గాని చెంచులకు కేటాయించినాకనే ఇవ్వాలని చెప్తున్నప్పటికీ కానీ కొంతమంది అధికారులు ఏమాత్రం పట్టించుకోవట్లేదని వారికి ఇవ్వడం జరిగింది స్పందించిన ఆయన తక్షణమే నీకు స్థలాలు వచ్చేలా సంబంధించిన డిఎఫ్ఓ గారితో మాట్లాడుతానని ఆయన సానుకూలంగా స్పందించారు ఆయన కలిసిన వారిలో కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం. శివపార్వతుల చెంచు గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షురాలు తోకల కామేశ్వరి పార్వతి. చెంచు గిరిజనులను మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం



**ప్రజావాణి శాయంపేట:** మండలం పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు జడ్పీ హెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థులు బాసని అన్విత 560/600. శివరాత్రి దీవెన 532/600, ఎండి రేష్మ 526/600 సాధించి పాఠశాల టాపర్లుగా మరియు మండల స్థానాలు కైవసం చేసుకున్నారు. బాలికల పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించారు. టీ ఎస్ డబ్ల్యూఆర్ ఎస్ వర్ష హాసిని 581. కేజీబీవీ హర్షిత 568. అలాగే నవోదయ హై స్కూల్ కానుగుల నేత్ర 562 మార్కులు సాధించారు. ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థులు కలిసి క్రమశిక్షణ అంకితభావంతో అత్యుత్తమ ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సహకారంతో ఫలితాలు సాధించినట్లు తెలిపారు ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశా ల ప్రధానో పాధ్యాయు రాలు విద్యార్థులను అభినందించారు.

# వామ్మో.. ఇక చుక్కలే...

- వచ్చే 2 నెలలు నిప్పుల కొలిమే..
- కేంద్రం హై అలెర్ట్..



**హైదరాబాద్/మన ప్రజావాణి (ఏప్రిల్ 29):** ఈసారి ఎండలు గతంలో ఎన్నడూ లేనంత తీవ్రంగా ఉండబోతుందన్న భారత వాతావరణ శాఖ హెచ్చరికలతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఏప్రిల్ నుండి జూన్ వరకు దేశంలోని పలు రాష్ట్రాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున, ప్రజారోగ్య పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదేశించింది. కేంద్ర ఆరోగ్య కార్యదర్శి పుణ్య సలీల శ్రీవాస్తవ అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు పంపిన లేఖలో చేపట్టాల్సిన సన్నద్ధతా చర్యలను నొక్కి చెప్పారు.

కేంద్రం ఏం చెప్పిందంటే..?

ప్రత్యేక హీట్-స్ట్రోక్ యూనిట్లు : అన్ని ఆరోగ్య కేంద్రాల్లో వడదెబ్బ బాధితుల కోసం ప్రత్యేక నిర్వహణ విభాగాలను ఏర్పాటు చేయాలి.

రియల్ టైమ్ రిపోర్టింగ్: వడదెబ్బ కేసులను సమీకృత ఆరోగ్య సమాచార వేదికలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలి. అంబులెన్స్ సన్నద్ధత: అత్యవసర సమయాల్లో బాధితులను వేగంగా ఆసుపత్రికి తరలించేలా అంబులెన్స్ సేవలను సిద్ధంగా ఉంచాలి. ముందస్తు హెచ్చరికలు: వాతావరణ మార్పులపై ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తూ ముందస్తు హెచ్చరికలను జారీ చేయాలి.

వడగాల్పుల ప్రభావం ఎక్కడ ఎక్కువ ఉంటుంది..?

ఐఎమ్‌డి అంచనాల ప్రకారం.. ఈ ఏడాది ఈ క్రింది ప్రాంతాల్లో వేడి తీవ్రత అధికంగా ఉండనుంది. తూర్పు - మధ్య భారతం: ఒడిశా, పశ్చిమ బెంగాల్. వాయువ్య భారతం: ఉత్తర భారతదేశం లోని మైదాన ప్రాంతాలు. తీర ప్రాంతాలు: ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి తీరాల్లో వడగాల్పుల ప్రభావం గణనీయంగా ఉండనుంది. పశ్చిమ భారతం: గుజరాత్, మహారాష్ట్ర మరియు కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలు ప్రభావితం కానున్నాయి.


ప్రభుత్వ లక్ష్యం.. సున్నా మరణాలు

తీవ్రమైన వేడిమి వల్ల సంభవించే అనారోగ్యాలను తగ్గించడం, మరణాలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా కేంద్రం ఈ ప్రణాళికను సిద్ధం చేసింది. సమన్వయ యంత్రాంగాలను బలోపేతం చేసి, క్షేత్రస్థాయిలో మార్గదర్శకాలను పక్కాగా అమలు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి. వేసవి తీవ్రత సన్నద్ధతా వ్యవస్థలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని, ప్రజలు కూడా మధ్యాహ్న సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

# అమ్మవారి గుడి స్థలం ఆక్రమణ

- ఎమ్మార్వోను కలిసి వినతి పత్రం అందజేసిన అల్లవాడ గ్రామస్తులు

**చేవెళ్ల //ఏప్రిల్ 29(ప్రజావాణి).**గుడి స్థలాన్ని కబ్జాచేసి ఇంటి ప్రహరీ నిర్మాణం చేపడుతున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అల్లవాడ గ్రామస్తులు బుధవారం చేవెళ్ల ఎమ్మార్వోను కలిసి వినతి పత్రం అందజేశారు. చేవెళ్ల మండల పరిధిలోని అల్లవాడ గ్రామంలో అదే గ్రామానికి చెందిన బోనగిరి సంజీవ అనే వ్యక్తి గ్రామంలో 50 ఏళ్లుగా పూజాలందుకుంటున్న మైసమ్మతల్లి అమ్మవారి గుడి స్థలాన్ని ఆక్రమించి ఇంటి ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నాడని అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని గుడి స్థలాన్ని కాపాడాలని గ్రామానికి చెందిన మలగళ్ల రామకృష్ణ, మలగళ్ళ శివశంకర్, గ్రామస్థులతో కలిసి డిప్యూటీ తహసీల్దార్ రాజేంద్రకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 50 ఏళ్లుగా అమ్మవారికి పూజలు చేస్తూ మొక్కులు చెల్లించుంటున్నామని, అమ్మవారికి గుడి లెనందున పెద్దమనుషుల సహకారంతో త్వరలో గుడి నిర్మాణం చేపట్టదలుచుకున్నామని, ఇంతలోనే సంజీవ అనే వ్యక్తి గుడి స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపడుతున్నాడని ఆరోపించారు. ఈ ఆక్రమణ పై గ్రామంలో పెద్దమనుషుల పంచాయతీ జరిగిందని, ఈ పంచాయతీలో గ్రామ సర్పంచి, ఉపసర్పంచులు మరికొంతమంది



పెద్దమనుషులు చెప్పిన సంజీవ లెక్కచేయకుండా ఎవ్వరికి




చెప్పుకుంటారో చెప్పుకోండంటూ మొండివైఖరి అవలంబిస్తూ ఆక్రమణ కు పాల్పడ్డాడని అన్నారు. ఈ విషయంపై వివాదం చెలరేగటంతో గత నాలుగు రోజుల క్రితం చేవెళ్ల పోలీస్ స్టేషన్లో పిర్యాదు కూడా చేశామని రామకృష్ణ, శివశంకర్ తెలిపారు. వెంటనే ఆక్రమణకు గురైన అమ్మవారి గుడి స్థలాన్ని కబ్జాచేరలోంచి విడిపించి, సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ అల్లావాడ గ్రామ అధ్యక్షులు శివగాళ్ల విజయ్ కుమార్, ఎమ్మార్పిఎస్ గ్రామ అధికారప్రతినిధి బోనగిరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్

- రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలి.
- అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు.

**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 29):** అన్నపురెడ్డిపల్లి మండలం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత బుధవారం ఆకస్మికంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు. కేంద్రంలో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా స్వీకరిస్తున్నారా అనే విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించి, సంబంధిత అధికారులను వివిధ అంశాలపై ప్రశ్నించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధాన్యంలో తేమ శాతాన్ని నిర్ధారించడానికి ఉపయోగిస్తున్న మాయిశ్చరైజింగ్ యంత్రం పనితీరును కలెక్టర్ పరిశీలించారు. తేమ శాతం నిర్ధారణలో ఎలాంటి లోపాలు లేకుండా, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా పరీక్షించి, వెంటనే కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని సూచించారు.రైస్ మిల్లులకు ధాన్యం ట్యాగింగ్ విధానం, కొనుగోలు రిజిస్టర్ల నిర్వహణ, టోకెన్ పంపిణీ వ్యవస్థపై సమగ్ర సమాచారం సేకరించారు. టోకెన్లను సమయానికి జారీ చేసి రైతులు



అనవసరంగా వేచి ఉండకుండా చూడాలని, ప్రతి రైతుకు పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. కొనుగోలు కేంద్రంలో సరైన రికార్డుల నిర్వహణ ఎంతో కీలకమని, ప్రతి నమోదు ఖచ్చితంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం రైతులకు మద్దతుగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి, ప్రతి రైతు లాభపడేలా చూడటం అధికారుల బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం పెంట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లును తనిఖీలు తాసిల్దార్ స్వర్ణ, ఎంపిడిఓ మహాలక్ష్మి, ఎంపీఓ షబానా, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ అనూష తదితరులు పాల్గొన్నారు.




# గుండాల మండలంలో ప్రజాపాలన ప్రగతి కార్యక్రమం విజయవంతం

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా స్మార్ట్ ఫోన్లు, చెక్కుల పంపిణీ

**మన ప్రజావాణి । పినపాక నియోజకవర్గం । ఏప్రిల్ 29:**గుండాల మండలంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని పలు సంక్షేమ పథకాల లబ్ధిదారులకు సాయం అందజేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు మొత్తం 60 స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. అలాగే 14 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ పథకాల చెక్కులు అందజేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి సిఎంఆర్ఎఫ్ ద్వారా 6 మంది లబ్ధిదారులకు రూ. 2 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా అందిస్తున్న అంగన్వాడీ సిబ్బందికి సాంకేతిక సదుపాయాలు కల్పించడం వల్ల సేవలు మరింత వేగవంతం అవుతాయని చెప్పారు.సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వ్యక్తిగత వివరాలను రక్షించుకోవాలని సూచించారు. పిల్లల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ, ఎంపీడీవో, ఎమ్మార్వో, జిల్లా కార్యదర్శి ఖదీర్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్తయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దారా అశోక్, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక నాయకు లు, అధికారులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# హాతిరామ్ బాబాజీ మఠం ఉత్తర ద్వారం వెంటనే తెరవాలి -- టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడును కలిసిన నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ నియోజకవర్గం ఏప్రిల్ 29:** భారతదేశంలోని సుమారు 15 కోట్ల బంజారా సమాజం ఆరాధ్య దైవంగా భావించే బాదావత్ ఆశారాం బల్చోద్ (హాతిరామ్ బాబాజీ) ఆధ్యాత్మిక వారసత్వాన్ని తరతరాలకు అందించాలనే గొప్ప సంకల్పంతో, ప్రతి బంజారా భక్తుడు వెంకటేశ్వర స్వామి దర్శనం అనంతరం హాతిరామ్ మఠానికి భోగ్ బండి సమర్పించి పూజించడం అనాదిగా కొనసాగుతున్న సంప్రదాయం. ఇటీవల దేశ ప్రధానమంత్రి హాతిరామ్ బాబాజీని బంజారా సమాజానికి చెందినవారని గుర్తించి ప్రకటించడం ఎంతో ఆనందదాయకం. ఇదే సమయంలో, హాతిరామ్ బాబాజీ మఠానికి సంబంధించిన ఉత్తర ద్వారం అనేక సంవత్సరాలుగా మూసివేయబడటం ఆందోళనకర విషయం. ఈ ద్వారం ద్వారా భక్తులు మాత్రమే కాకుండా పూజారులు కూడా సంప్రదాయ ప్రకారం సేవలు నిర్వహించే అవకాశం ఉండేది. ప్రస్తుతం ఉత్తర ద్వారం మూసివేయబడటం వలన భక్తులు, పూజారులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, హాతిరామ్ మఠం నుండే ఇప్పటికీ వచ్చే ప్రసాదంతోనే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పూజలు ప్రారంభమవుతున్నాయి అనేది విశేషం. కాబట్టి, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్న దాదాపు 40 లక్షల లంబాడీ బంజారా భక్తుల తరఫున, అలాగే దేశవ్యాప్తంగా ఉన్న బంజారా సమాజం తరఫున, ముఖ్యమంత్రి వినమ్రంగా



కోరుతున్నాము --- హాతిరామ్ బాబాజీ మఠం ఉత్తర ద్వారాన్ని వెంటనే తిరిగి ప్రారంభించగలరు. ఇకపోతే, గత ప్రభుత్వం హాతిరామ్ బాబాజీ మఠానికి ట్రస్ట్ ఏర్పాటు చేయాలని ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలుకాలేదు. ఈ అంశంపై మేము గతంలో టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడు కలసి వినతిపత్రం అందజేశాము. ఈ రోజు ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ టిటిడి బోర్డు చైర్మన్ బి.ఆర్. నాయుడు కలసి, బంజారా సమాజానికి ఆరాధ్యమైన హాతిరామ్ మఠాన్ని పునరుద్ధరించి, భవిష్యత్తు తరాలకు అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఎక్స్ ఎంపీ సీతారాం నాయక్ మరియు ఎస్టీ సెల్



సభ్యులు రాంబాబు నాయక్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిటిడి బోర్డు చైర్మన్ బి.ఆర్. నాయుడు సానుకూలంగా స్పందించి, మే 6 లోపు జరిగే టిటిడి బోర్డు సమావేశంలో ఈ పిటిషన్‌పై చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు. బంజారా సమాజం ఆధ్యాత్మిక భావోద్వేగాలను గౌరవిస్తూ, హాతిరామ్ బాబాజీ మఠానికి సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాము. ఇట్టి కార్యక్రమంలో మాజి పార్లమెంటు సభ్యులు సీతారాం నాయక్ గారు మరియు ఎస్టీ సెల్ సభ్యులు రాంబాబు నాయక్ పాల్గొన్నారు

# అక్షర పాఠశాలలో ప్రతిభా పేలుడు

● పదో తరగతి ఫలితాల్లో అద్భుత రికార్డు -- రాష్ట్ర స్థాయిలో మెరిసిన విద్యార్థులు.







**కొండాపూర్ ఏప్రిల్ 29 (ప్రజావాణి):** నేటి పదో తరగతి ఫలితాల్లో అక్షర పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. అత్యుత్తమ మార్కులతో మండల, జిల్లా మాత్రమే కాకుండా రాష్ట్ర స్థాయిలోనూ తమ ప్రతిభను చాటుకున్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు 593, 592, 592, 588, 588, 588, 587, 586, 586, 585 వంటి అగ్రశ్రేణి మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. ముఖ్యంగా సయ్యద రిదా ఈరమ్ (593), పి. అక్షిత (592), బి. స్టెల్లా (592) వంటి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఇంకా 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 90కి చేరడం పాఠశాల ప్రతిష్టను మరింత పెంచింది. ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయ బృందాన్ని ప్రధానోపాధ్యాయుడు టి. రాజయ్య, డైరెక్టర్లు నాగరాజు, చంద్రశేఖర్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాజయ్య మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. అక్షర పాఠశాల మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

# TSUTF కుటుంబ సంక్షేమ నిధి చెక్కు పంపిణీ

**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 29:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సీనియర్ నాయకులు, సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గారకుంట తండా ప్రధానోపాధ్యాయులు, భానోత్ .నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కుటుంబ సంక్షేమ నిధి పథకం క్రింద ఆరు లక్ష రూపాయల చెక్ ను తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి చేతుల మీదుగా నాగేశ్వరరావు సతీమణి ఆదిలక్ష్మికి వారి స్వగ్రామం సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలం, రేగుల గడ్డ తండా గ్రామంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా చావా రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రతిష్టాత్మకంగా మూడు సంవత్సరాల క్రితం ప్రవేశపెట్టిన కుటుంబ సంక్షేమ నిధి పథకం ఒక్కరి కోసం అందరం అందరికోసం ప్రతి ఒక్కరం నినాదంతో ఇప్పటి వరకు 59 మంది చనిపోయిన ఉపాధ్యాయుల కుటుంబాలకు 6 లక్షలు చొప్పున సుమారు మూడున్నర కోట్ల రూపాయలు ఉపాధ్యాయుల నుంచి సమీకరించి అందించడం జరిగిందని, సంపాదించే కుటుంబ పెద్ద చనిపోయినప్పుడు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే మానవతా దృక్పథంతో ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని, భారతదేశంలో ఏ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘం కూడా ఇంత




మంచి పథకాన్ని ప్రారంభించి అమలు చేయడం లేదనీ, అది కేవలంTSUTF కే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న TSUTF రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు FWF చైర్మన్ ఎం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కుటుంబ సంక్షేమ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా క్రమశిక్షణతో నిర్వహిస్తూ, చనిపోయిన ఉపాధ్యాయుల కుటుంబాలను ఆదుకుంటుందని, TSUTF నాయకులుగా, కార్యకర్తలుగా నిబద్ధతతో పని చేస్తూ అకస్మాత్తుగా చనిపోయిన ఉపాధ్యాయుల కుటుంబాల్లో వెలుగు నింపుతుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి సరోజా నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ రాము మాట్లాడుతూ ఒక సాధారణ కార్యకర్త చనిపోతే రాష్ట్ర నాయకుల నుండి మండల నాయకుల వరకు అందరూ హాజరై తామున్నామంటూ కుటుంబాలను ఆదుకునే తీరు చాలా గొప్పగా ఉందనీ, ఇంత మంచి పథకం ఏ ఉపాధ్యాయ సంఘం, ఏ ఉద్యోగ సంఘం కూడా గతంలో ప్రారంభించి అమలు చేయలేదనీ, TSUTF కొనసాగిస్తున్న FWF పథకం కలకాలం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో TSUTF రాష్ట్ర కార్యదర్శి మరియు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య, FWF రాష్ట్ర వైస్ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, FWF రాష్ట్ర కోశాధికారి వై సైదులు, TSUTF< జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు N. నాగేశ్వరరావు, V. రమేష్, K. బాల సైదిరెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్ సాంబయ్య, జిల్లా స్టడీ సర్కిల్స్ కన్వీనర్ R. శ్రీను, గరిడేపల్లి మండల అధ్యక్షులు దీ. నాగేశ్వరరావు, FWF గరిడేపల్లి మండల కన్వీనర్ R. రవీందర్, నేరేడుచర్ల మండల ప్రధాన కార్యదర్శి బి. అక్కయ్య బాబు, మేళ్లచెరువు మండల అధ్యక్షులు కె. ఆంజనేయులు, సీనియర్ నాయకులు జష్ట. కృష్ణయ్య, B. సైదులు నాయక్, పి. రాంబాబు, వై. సైదిరెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మోతిలాల్, బి. నందా, ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ శిక్షణ ముగింపు కార్యక్రమం లో సందేశం ఇచ్చిన ఎంపీడీవో ఆర్ సరోజ



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 29:** స్వాతంత్రానంతరం జరుగనున్న 8వ జనాభా లెక్కల సేకరణలో భాగంగా జరగనున్న ఇండ్ల జాబితా గృహ గణనకు సంబంధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొనుగోడు లో సూపర్వైజర్స్ మరియు ఎన్యుమరేటర్లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో మండల అభివృద్ధి అధికారి R .సరోజ , గౌరవ మండల విద్యాధికారి పానుగోతు ఛత్రు నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 11 నుండి జూన్ 9 వరకు జరగనున్న ఇళ్ల జాబితా గృహ గణన లో ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని జాతీయ అభివృద్ధి ప్రణాళికలో భాగస్వాములైనందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన ఉపాధ్యాయులు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ తమ విధులను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ప్రజలు కూడా తమ ఇంటికి వచ్చిన అధికారికి ఖచ్చితమైన సమాచారం అందించాలని ఈ సమాచారం అంతా గోప్యంగా ఉంచబడుతుందని ఈ సందర్భంగా అన్నారు. అలాగే ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన చేసుకునే అవకాశం ఉన్నది కనుక ఉపాధ్యాయ ఉద్యోగులందరూ తప్పనిసరిగా స్వీయ గణన చేసుకోవడమే కాకుండా తమ సమీప బంధుమిత్రులకు కూడా అవగాహన కల్పించి ఎక్కువ సంఖ్యలో స్వీకరణ ప్రక్రియ జరిగేలా కృషి చేయాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఫీల్డ్ ట్రైనర్లుగా గోదేశి దయాకర్, రణబోతు రవీందర్, అసిస్టెంట్ గణాంక అధికారి గోపి, టెక్నికల్ అసిస్టెంట్ ఆలీ లతోపాటు మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మల్కాపూర్‌లో ఆధ్యాత్మిక మహోత్సవాల వెల్లువ

● పార్వతి మరకత రాజరాజేశ్వర స్వామి దివ్య ప్రతిష్టలో మూడో రోజు పూజలు వైభవంగా -- మహా చండీ హోమంతో భక్తుల తరలి రాక .

**కొండాపూర్ ఏప్రిల్ 29 (ప్రజావాణి):** మండలం మల్కాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ పార్వతి మరకత రాజరాజేశ్వర స్వామి దివ్య ప్రతిష్ట మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. మహోత్సవాల మూడో రోజు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఆవాహిత దేవతా పూజ, ఆవాహిత దేవత హవనము విశేషంగా జరిగింది. అనంతరం వేద పండితులు అరుణ మహాసౌర పారాయణాలు,పంచసూక్త హోమములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ధాన్య దివాసము కార్యక్రమం కూడా భక్తుల సమక్షంలో జరిగింది. బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి సాయంత్రం సమయంలో విశేష సంకీర్తన, నీరాజనం సేవలు



నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా మహా చండీ హోమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ హోమంలో పాల్గొన్న భక్తులు



ప్రత్యేక ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమానికి పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. నిర్వహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. మహోత్సవాలు భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతుండగా, రాబోయే కార్యక్రమాలకు కూడా భారీగా భక్తులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి....

● బచ్చలకూరి కృష్ణ ప్రసాద్

● హుజుర్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 29:** ఒంటెద్దు నరసింహారెడ్డి నువ్వు కనీసం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అయినా తెలుసునా.......మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని విమర్శించడం అంటే ఆకాశం మీద ఉమ్మి వేసినట్టే...ఈరోజు మా మంత్రి చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు సైతం మెచ్చుకుంటున్నాయి..ఊరు పేరులేని నువ్వు,నీ నాయకుల ముందు ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి అవగాహన లేకుండా, మంత్రి ఉత్తమ్ మీద అసత్య ఆరోపణ చేస్తే నీకు నీ పార్టీకి ఈ నియోజకవర్గ ప్రజలే తగిన బుద్ధి చెప్తారు...వేలకోట్లతోని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న మంత్రి ఉత్తమ్ ని ఇక్కడ ప్రజలు గుండెల్లో పెట్టుకొని పూజిస్తున్నారు... భావితరాల భవిష్యత్తు కోసం, ప్రజలందరి సంక్షేమం కోసం, పనిచేస్తున్నటువంటి మంత్రి ఉత్తమ్ గారిని విమర్శిస్తే,ఇక్కడ ప్రజలు చూస్తూ ఊరుకోరు...నిన్ను హుజూర్నగర్ లో రోడ్ల మీద తిరగకుండా ఉరికించుకుంటూ కొడతారూ జాగ్రత్తగా ఉండమని హెచ్చరిస్తున్నాం..ఖబర్దార్ ఒంటెద్దు నరసింహారెడ్డి...

# డ్రగ్స్ రవాణా విక్రయం వినియోగంపై నిఘా పెట్టాలి...

● జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29:** మాదకద్రవ్యాల రవాణా , విక్రయం , వినియోగంపై గట్టి నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో (నార్కోటిక్స్ కోఆర్డినేషన్) సమావేశంలో జిల్లా కలెక్టర్ , ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ , అడిషనల్ ఎస్పి లక్ష్మీనారాయణ లతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్‌కు సంబంధించిన అక్రమ కార్య కలాపాలను అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యువత ను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఇంటర్మీడియట్ కళాశాలలు , క్రీడా పోటీల వద్ద ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. విద్యార్థులను దుష్ప్రవర్తనల నుండి దూరంగా ఉంచేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని తెలిపారు. గ్రామ , వార్డు స్థాయిలో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ కమిటీలు సమర్థ వంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని , వాటి కార్య కలాపాలను క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. అలాగే ఇంటర్మీడియట్ కళాశాలల్లో డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక క్యాలెండర్ రూపొందించి , దాని ప్రకారం కార్యక్రమాలను నిర్వ హించాలని



తెలిపారు. జిల్లా విద్యా అధికారి విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని , విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య , సామాజిక నష్టాలను వివరించాలని ఆదేశించారు. అదే విధంగా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ డ్రగ్స్ సరఫరా , నిల్వ మరియు వినియోగంపై కఠిన తనిఖీలు నిర్వహించి , నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసు కోవాలని సూచించారు. జిల్లాలో అన్ని సంబంధిత శాఖలు పరస్పర సహకారంతో పనిచేసి డ్రగ్స్ సమస్యను పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.



జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ కాలేజీ , ఫ్యాక్టరీ , గ్రామాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. యువత డ్రగ్స్ కి అలవాటు పడకుండా చూడాలన్నారు. ప్రజల్లో అవగాహన పెంపు ద్వారా డ్రగ్స్ వినియోగాన్ని తగ్గించ వచ్చని , ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరిన్టెంట్ విష్ణుమూర్తి , డీఈవో సత్య నారాయణ , జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ , జిల్లా వైద్యాధికారి మనోహర్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గేల్లు శ్రీనివాస్ యాదవ్ ఫీజు పోరుబాట పిలుపు లో భాగంగా

● బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివను అరెస్టు చేసిన శాయంపేట పోలీసులు




**ప్రజావాణి శాయంపేట :** మండల కేంద్రంలోని తహారా పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన లో విద్యార్థులు తీవ్ర మనోవేదన కు గురవుతున్నారని ఫీజు రీఎంబర్స్మెంట్ ఎనిమిది వేల కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని అవి వెంటనే విడుదల చేయాలని మండిపడ్డారు ఇందులో భాగంగా ఈరోజు వృత్తి విద్యా కళాశాలలో డిగ్రీ కళాశాలలో బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ బంద్ పిలుపునివ్వగా కనీసం విద్యార్థుల సమస్యలపై పోరాడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలు విధిస్తున్నారని ఎక్కడికక్కడ అరెస్టులు చేస్తున్నారు అని రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని విద్యార్థులు ప్రజలు యువకుల రైతుల చేతిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర పరాజయం పొందుతుందని ఎద్దేవా చేశారు ఈ అక్రమ అరెస్టులను వెంటనే నిలిపివేయాలని రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుంది ప్రజా పాలన కొనసాగించాలని కోరారు

## అమరవీరుల స్మారకంతో పోలీసులకు నూతన విశ్రాంతి భవనం ప్రారంభం

● పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హుజురాబాద్ ఏసీపీ వి మాధవి







**జమ్మికుంట హుజూరాబాద్ఏప్రిల్ 29 (ప్రజావాణి)**పోలీసు సిబ్బంది సంక్షేమం, వసతి సౌకర్యాల మెరుగుదలకు మరో ముందడుగు పడింది హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్మించిన నూతన అమరవీరుల స్మారక బ్యారక్ సిబ్బంది విశ్రాంతి భవనం"ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకునే విధంగా ఈ భవనం నిర్మించామని తెలిపారు. ప్రజల రక్షణ కోసం నిరంతరం కృషి చేసే పోలీసులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి సేవా తత్వం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. సిబ్బంది ఆరోగ్యం, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఆధునిక వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడానికి సిబ్బందికి సరైన వసతులు అవసరమని అందుకు ఈ భవనం ఉపయోగపడు తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఏసీపీ వి. మాధవి, ఇన్స్పెక్టర్లు కరుణాకర్, శ్రీనివాస్, రామకృష్ణ, ఎస్సైలు తిరుపతి, స్వాతి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రభంజనం

**జమ్మికుంట ఏప్రిల్ 29 (ప్రజావాణి):**ఇల్లంతకుంటలో పదవ తరగతి ఫలితాలు వెల్లడించడం జరిగినది. ఇందులో భాగంగా ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట లో చదువుతున్న 47 మంది విద్యార్థులకు గాను 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగినది పాఠశాల నుండి తిప్పరపోయిన రితీష్ 538 మార్కులతో ప్రథమ స్థానం కొల్లూరు సిరి 535 మార్కులతో ద్వితీయ స్థానం, ఇల్లందు ల అభిరామ్ 534 మార్కులతో తృతీయ స్థానం సాధించడం జరిగినదిపాఠశాల ప్రధానోపాధ్యాయులుతస్మిన్ నజ్మీన్. మాట్లాడుతూ ఇల్లందకుంట మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట మండల స్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొందడం జరిగినది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇల్లందకుంట పాఠశాల ప్రథమ స్థానం సాధించడం జరిగినది మండలంలో పాఠశాలలో చదువుతున్నటువంటి 47 మంది




విద్యార్థులకు గాను 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం చాలా సంతోషంగా ఉందని, పాఠశాల నుండి 100% ఉత్తీర్ణత సాధించడానికి గల కారణమైన పాఠశాల ఉపాధ్యాయులందరికీ మరియు విద్యార్థులందరికీ ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల నుండి ప్రథమ స్థానం ద్వితీయ స్థానం మరియు తృతీయ స్థానం సాధించినటువంటి విద్యార్థులకు పుష్పగుచ్ఛమిచ్చి అభినందిం చడం జరిగినది. ఇలాగే పాఠశాలకు వచ్చే విద్యా సంవత్సరంలో కూడా 100% ఉత్తీర్ణత సాధిస్తామని అలాగే అడ్మిషన్స్ కూడా ఎక్కువగా సేకరించి పాఠశాలని మండలంలో ముందంజగా నిలబెడతామని తెలిపారుఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్లీమ్ నజ్మీన్ మండల విద్యాధికారి కొర్ర రాములుపాఠశాల ఉపాధ్యాయులు కె. జయప్రకాష్, సిహెచ్. వేణు, కే. శంకర్, కే. సత్యం, ఎం. సమిరెడ్డి, సిహెచ్. కౌసల్య, జి. అన్నపూర్ణ, సిహెచ్. రామకృష్ణ ఏ. సురేష్ ఎం. ఐలయ్య డి. ఉమాదేవి ఆర్ దేవేందర్ డి పరమేశ్వర్ వనిత స్రవంతి విశ్వతేజలు పాల్గొని విద్యార్థులను అభినందించడం జరిగినది.

## పదో తరగతి ఫలితాల్లో గాయత్రీ విద్యానికేతన్ ఘన విజయం -- 100% ఉత్తీర్ణత

● చైర్మెన్ అల్లేంకి శ్రీనివాస్

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 29:**పెద్దపల్లి, ఏప్రిల్ 29, 2026: బుధవారం విడుదలైన ఎస్ఎస్సీ (రాజ) ఫలితాలలో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రీ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి విశేష ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. బి. వీక్షిత్ 583 మార్కులతో ప్రథమ స్థానం పొందగా, నూర్ ఫాతిమా 582, పి. సుబీక్షన్ 581, బి. గీతిక 579, అమీమా తహ్రీన్ 578, జే. సాహితీ ప్రియ 575, జి. అశ్విత్ కౌండిన్య 575, ఎన్. హరిని 572, యు. చక్రిక 571, సి. హెచ్. లయవర్ధిని 571 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారు. గణితంలో ముగ్గురు విద్యార్థులు 100/100 మార్కులు సాధించగా, 25 మంది విద్యార్థులు 90కి పైగా మార్కులు పొందారు. అలాగే భూసారపు వీక్షిత్ తెలుగులో 100/100 మార్కులు సాధించడం పాఠశాలకు గర్వకారణమని సంస్థ చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ పరీక్షలకు హాజరైన మొత్తం 61








మంది విద్యార్థులలో అందరూ ఉత్తీర్ణత సాధించడం ఆనందదాయకమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా 500కి పైగా మార్కులు 36 మంది విద్యార్థులు సాధించడం విశేషమని అన్నారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపల్ విజయ్, వైస్ ప్రిన్సిపల్ ప్రియాంకతో పాటు ఉపాధ్యాయులు సృజన, గౌసియా, లింగేశ్వర్, రాజ్ కుమార్, సదానందం, సంయుక్త, మహేష్, రిజ్వాన్ విద్యార్థులను అభినందించారు.

## ఆళ్లపల్లి రైతు వేదికలో స్మార్ట్ ఫోన్ల పంపిణీ

● ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా లబ్ధిదారులకు సాయం





**మన ప్రజావాణి । పినపాక నియోజకవర్గం । ఏప్రిల్ 29:**ఆళ్లపల్లి మండలంలోని రైతు వేదికలో బుధవారం అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని 38 మంది అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు అందజేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి సిఎంఆర్ఎఫ్ ద్వారా ఇద్దరు లబ్ధిదారులకు సుమారు రూ. 80,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా అందిస్తున్న అంగన్వాడీ టీచర్లకు సాంకేతిక సదుపాయాలు కల్పించడం ద్వారా సేవలు మరింత వేగవంతం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు, ఎంపీడీవో, ఎమ్మార్వో, ఇతర శాఖల అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో టీజీఎంఆర్ఎస్ టాపర్‌గా మెరిసిన కుమ్మరి మేఘన మాధురి

**ప్రజావాణి జిల్లా ప్రశతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 29:** పెద్దపల్లి పట్టణంలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ (టీజీఎంఆర్ఎస్)లో 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థిని కుమ్మరి మేఘన మాధురి 570 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. అన్ని విషయాల్లో ప్రతిభ కనబరిచి ఈ ఘనత సాధించడం పాఠశాలకు గర్వకారణమైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు మేఘన మాధురిని అభినందిస్తూ, ఆమె కృషి, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. తన విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే ప్రధాన కారణమని మేఘన మాధురి పేర్కొంది. క్రమశిక్షణతో చదివితే ఎవరైనా మంచి ఫలితాలు సాధించవచ్చని ఆమె సూచించింది.



## ఘనంగా తెలంగాణ జన సమితి 8వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

● కరీంనగర్ జిల్లా కేంద్రంలో వృద్ధులకు పండ్లు,మజ్జిగ పంపిణీ

● తెలంగాణ జన సమితి మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి

**జమ్మికుంట ఏప్రిల్ 29 (ప్రజావాణి)**తెలంగాణ జన సమితి ( టీజేఎస్) పార్టీ 8వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలో పార్టీ శ్రేణులు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాయి. సామాజిక బాధ్యతలో భాగంగా జిల్లా కేంద్రంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు వృద్ధాశ్రమ నివాసితులతో నేరుగా మాట్లాడి, వారి ఆరోగ్యం విద్య ఇతర అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు ఎల్లవేళలా అండగా ఉంటామని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రొఫెసర్, ఎమ్మెల్సీ కోదండరాం నాయకత్వంలో టీజేఎస్ పార్టీ ఆవిర్భావం నుండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని




పోరాటం చేస్తోందని పేర్కొన్నారుసామాన్య ప్రజల గొంతుకగా మారి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారుమహిళలు,యువత బలహీన వర్గాల అభివృద్ధి కోసం పార్టీ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని వివరించారు. ప్రజా సమస్యలపై పోరాటంతో పాటు సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మేలు



చేయడమే మా లక్ష్యమని,భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి,పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కర్రె సతీష్ యాదవ్,యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అరికిల్ల భానుచందర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు పార్టీ నాయకులు సంజీవ్, కుమార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహణ





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 29-:** మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సౌజన్యంతో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా "చైల్డ్ సేఫ్టీ & ప్రొటెక్షన్ అండ్ సే నో టూ " వెల్ఫేర్ వీక్ కార్యక్రమాలు ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాల మూడవ రోజు (డే -3) సందర్భంగా పెద్దపల్లిలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కాలేజీలో సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం, ఫేక్ కాల్స్, ఓటీపీ మోసాలు వంటి సైబర్ నేరాలపై వివరించారు. అలాగే వ్యక్తిగత సమాచారాన్ని రక్షించుకోవడం, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని, అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోకూడదని సూచించారు. సైబర్ నేరాలు జరిగితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ గజ్జి కృష్ణ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జితేందర్, పెద్దపల్లి ఎస్ ఐ లక్ష్మణ్ రావు, ప్రొటెక్షన్ ఆఫీసర్లు నిర్మల, కనకరాజు, సైబర్ క్రైమ్ ఏ ఎస్ ఐ , అలాగే డీసీపి యు సిబ్బంది వెంకటస్వామి, శ్రావణ్, రమ, కల్పన పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి

● ఆంక్షలతో నిర్లక్ష్యం చేయొద్దు

● నిర్లక్ష్యం కొనసాగితే కలెక్టరేట్ ను ముట్టడిస్తాం

● తెలంగాణ రైతు సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

**జమ్మికుంట ఏప్రిల్ 29 (ప్రజావాణి):**రాష్ట్ర ప్రభుత్వం ఈ రబీ సీజన్లో ఐకెపి, ప్యాక్స్, డీసీఎంఎస్, హాకా సంస్థల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభించి కొనుగోళ్ళు వేగవంతం చేయకపోవడం మూలంగా అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు బుధవారం రోజున తెలంగాణ రైతు సంఘం జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో మడిపల్లి గ్రామం లోని ఐకెపి వద్ద కొనుగోలు సెంటర్ ను సందర్శించి, కొనుగోళ్ల తీరు పరిశీలించారునిర్వాహకులు సెంటర్లో కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారుటార్పాలిన్లు రైతులకు ఇవ్వకుండానీడ కోసం టెంట్లు వేయకుండా మంచినీటి సౌకర్యం కల్పించకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ధాన్యం కొనుగోళ్లలో అనేక కొర్రీలు పెడుతూ కొనుగోలు చేయడం లేదని, పక్షం రోజులుగా సెంటర్ లోనేధాన్యంకాపలాఉంటున్నారుతేమ పేరుతోకాటాలు వేయకపోవడం మూలంగామబ్బులువచ్చినప్పుడు ధాన్యాన్ని కుప్పలు పోస్తూ ఆరబోస్తూ ప్రతినిత్యం ఇబ్బం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదనవ్యక్తంచేశారుపారదర్శకతఅక్రమాలను అరికట్టేందుకు తెచ్చిన కొత్త విధానాలు జిపిఎస్ ట్రాకింగ్, రియల్



టైం డాటా ఎంట్రీ రైతుల పాలిట శాపంగా మారిందన్నారుకొత్త నిబంధనలతో కొనుగోళ్ళు మరింత ఆలస్యం చేస్తున్నాయన్నారు కొనుగోలు సెంటర్లలో కుప్పలు తెప్పలుగా ధాన్యంరాశు లుఉన్నాయన్నారుఅకాల వర్షాలు వస్తే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందనీ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు లారీలు, ట్రాక్టర్లు, బొలెరో వాహనాలకు జిపిఎస్ సిస్టం ఏర్పాటు కోసం మూడు వేల నుండి 5000 ఖర్చు అవుతుందని దీంతో వాటి యజమానులు జిపిఎస్ చేసుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు ఎలాంటి ఆంక్షలు లేకుండా ట్రక్ షీట్, జిపిఎస్, ఆన్లైన్ విధానాలను తక్షణమే రద్దుచేసి పాత పద్ధతిలోనే ధాన్యం కొనుగోళ్ళు చేయాలన్నారునూతన విధానం తెచ్చి రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రధాని మోడీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ద్రోహులుగా మిగిలిపోతారని ధ్వజమెత్తారుకౌలు రైతుల



దయనీయ స్థితి పాలకులు అర్థం చేసుకోవాలన్నారుఇప్పటివరకు జిల్లాలో సుమారు 100 సెంటర్ల లోపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రజా ప్రతినిధులు, పాలక పార్టీ నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారని సుమారు 14 కేంద్రాల్లో మాత్రమే ధాన్యం కొనుగోలు చేశారని, గత ఏడాదితో పోల్చుకుంటే చాలా తక్కువగా కొనుగోలు చేశారన్నారు. ఈ రబీ సీజన్లో సుమారు 3.70 లక్షల మెట్రిక్ టన్ల దిగుబడి వస్తుందని సివిల్ సప్లై అధికారులు అంచనా వేయగా ఇప్పటివరకు కేవలం పదివేల టన్నుల లోపే కొనుగోలు చేయడం చూస్తుంటే ప్రభుత్వ అధికార యంత్రాంగం ఎంత నిర్ల క్ష్యంగా ఉందో అర్థమవుతుందన్నారు. సెంటర్లలో కనీస సౌకర్యాలు కల్పించి, పాత పద్ధతిలోనే ఎలాంటి ఆంక్షలు లేకుండా, యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు లేనియెడలజిల్లా కలెక్టరేట్ను,మంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ పర్యటనలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కాయిత లింగారెడ్డి, శీలం అశోక్ రైతు నాయకులు రాజిరెడ్డి, కస్తూరి రవి బండి ఓదెలు, వరికల రాజేశ్వర రావుసింగవేనకుమారస్వామిసురేష్తదితరులు పాల్గొన్నారు

# భక్తి కొండగా - గోలను కొండ...

- శంభులింగేశ్వర స్వామికి అభిషేకం చేసిన విప్ దంపతులు.
- నవగ్రహల ప్రతిష్టాపన అభయ ఆంజనేయ స్వామి విగ్రహావిష్కరణ.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29**యాదాద్రి భువనగిరి జిల్లా గోలనుకొండ గ్రామంలో బుధవారం రోజు ఘనంగా నిర్వహించిన నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన , అభయ ఆంజనేయ స్వామి విగ్రహావిష్కరణ కార్య క్రమంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత కూడా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు , బీర్ల అయిలయ్య వారి కుటుంబ సభ్యులు గ్రామంలోని శ్రీ శంభులింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకుని , స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నవగ్రహ విగ్రహాలు , అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించి , భక్తులకు దర్శనార్థం అందు బాటులో ఉంచారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గోలనుకొండ ను భక్తి కొండగా మార్చారన్నారు. ప్రజలలో ఐక్యత , శాంతి , సౌభ్రాతృత్వం పెరగాలంటే దేవాలయాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.అనంతరం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన అతిథి గృహాన్ని ఆయన ప్రారంభించారు. ఈ అతిథి గృహం గ్రామానికి వచ్చే భక్తులు , సందర్శకులకు సౌకర్యం గా ఉండేలా నిర్మించ బడిందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి బీర్ల ఫౌండేషన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు , గ్రామ పెద్దలు , భక్తులు , బీర్ల ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతనగర్ గురుకుల పాఠశాలలో 96% ఉత్తీర్ణత

- ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య
- అనంత నగర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత



**నేలకొండపల్లి ప్రతినిధి, మన ప్రజావాణి ఏప్రిల్ 29:**పదో తరగతి ఫలితాల్లో నేలకొండపల్లి మండలం అనంతనగర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రైవేటుకు దీటుగా రాణించారు. పరీక్ష రాసిన 79 మంది విద్యార్థుల్లో 76 మంది ఉత్తీర్ణత సాధించి, 96 శాతం ఫలితాలతో సత్తా చాటారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతుందని ఈ ఫలితాలు నిరూపించాయని ప్రిన్సిపాల్ శ్రీలత హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించిన పలువురు ప్రముఖులు, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి..

- గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు గోపాల్



**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస నియోజకవర్గంలో నీ మందస మండలం పిడి మందస గ్రామంలో శ్రీ కిల్లమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట సందర్భంగా గ్రీన్ ఆర్మీ గ్రామ పెద్దలు మరియు యువత ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. మందస మండల పరిసర గ్రామాల్లో పిడి మందస, సాబకోట, మందస గ్రామాల్లో శ్రీ కిల్లమ్మ తల్లి మహోత్సవాలు ప్రతి ఏటా దసరా సందర్భంగా జరుపుకుంటారు ఈ అమ్మవారికి చాలా ప్రత్యేకత ఉందని పరిసర ప్రాంత గ్రామస్తులందరూ విశ్వసిస్తారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎండోమెంట్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మూడు రోజులపాటు ప్రజల తండోపతండాలుగా వచ్చారు. ఈ కార్యక్రమంలో సేనాపతి ఢిల్లీ శ్వరరావు ఐఏఎస్, ప్రశాంతి ఐఏఎస్, ఏపీ ఎన్జీవో మరియు గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనేల గోపాల్ ,ఉపాధ్యాయులు గేదెల జగదీశ్వర్ రావు, బురద హరిబాబు, శిష్టకూర్మారావు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ధర్మారావు, రాజకీయ ప్రముఖులు,గ్రామ ప్రజలు,యువత తదితరులు పాల్గొన్నారు..

# వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

- మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం
- దళారుల దందాకు చెక్ రైతులకు న్యాయం జరిగే కొత్త దారి





**జమ్మికుంట ఏప్రిల్ 29 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ పత్తి మార్కెట్ యార్డులో రైతుల ప్రయోజనాలను కాపాడే దిశగా కీలక అడుగు పడింది మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం కావడం రైతుల్లో ఆశలను రెట్టింపు చేసిందిఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ ఘాటుగా స్పందిస్తూఇప్పటి వరకు దళారుల చేతిలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇకపై ఆ పరిస్థితి ఉండదు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రైతులకు నేరుగా అందేలా మార్కెట్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నాంఅనిస్పష్టంచేశారురైతులు తమ పంటను దళారులకు అమ్మి నష్టపోవడం మానుకుని, నేరుగా మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి అమ్ముకోవాలని చైర్మన్.పిలుపునిచ్చారు మధ్యవర్తుల మోసాలకు బలి కాకుండా, పారదర్శక వ్యవస్థలో తమ పంటను విక్రయిస్తే రైతులకు సరైన ధర లభిస్తుందని వివరించారుమార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు తక్షణ చెల్లింపులు సరైన తూకం పారదర్శక విధానం అమలు చేస్తామని తెలిపారు రైతుల కష్టానికి తగిన ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారుఇకపై మార్కెట్‌లో ఎలాంటి అక్రమాలు, అవినీతి, దళారుల దౌర్జన్యాలను సహించబోమని హెచ్చరించారు. రైతుల హక్కులను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సదానందం పా ష రాజేశ్వరరావు కందాల తిరుపతి హమాలి సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు సెంటర్ ఇన్చార్జి ఎగిత అశోక్ అర్ధిదారులు ఖరీదారులు గుమస్తాలు హమాలీలురైతులు ఇతర సిబ్బంది పెద్ద ఈ సంఖ్యలో పాల్గొన్నారు రైతులకు మద్దతుగా ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుందని అందరూ అభిప్రాయపడ్డారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 29:**రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విజయ దుందుభి మోగించడంతో బేగంపేట గ్రామ చౌరస్తా లోని శ్రీపాద స్మారక బస్ షెల్టర్ ఆవరణలో విద్యార్థులను దాసరి శివ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.శ్రీమంతుల పూర్ణచందర్ 554,ఇల్లందుల రాం చరణ్ 536,కొట్టే లాస్య 531,లతో సత్తా చాటారు. మరోవైపు విద్యార్థుల ప్రతిభకు కృషి చేసి వంద శాతం ఉత్తీర్ణతకు కారణమైన ఉపాధ్యాయ బృందం సేవలను కొనియాడుతూ వారిని శాలువాలతో సత్కరించి విద్యార్థులతో కేక్ కట్ చేయించారు. బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు భవిత ఒక వరం

- జిల్లా ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ కట్ల శ్రీనివాస్
- చెన్నారావుపేటలో ప్రత్యేక నమోదు కార్యక్రమం ర్యాలీ విజయవంతం







**చెన్నారావుపేట ఏప్రిల్ 29 (ప్రజావాణి):**ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం నిర్వహించిన ప్రత్యేక నమోదు కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల నుండి మండల రిసోర్స్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించి, వారిని విద్యావంతులను చేయాలనే నినాదాలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు హోరెత్తించారు. అనంతరం ఎం ఆర్ సి లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... భవిత కేంద్రాలు దివ్యాంగ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే వరాలని ఆయన కొనియాడారు. విద్య అనేది ప్రతి బిడ్డ హక్కు ప్రత్యేక అవసరాలున్న పిల్లలు కూడా సామాన్యులతో సమానంగా అవకాశాలు పొందాలి. ప్రతి గ్రామంలోనూ ఇలాంటి పిల్లలను గుర్తించి భవిత కేంద్రాల్లో చేర్పించడం ద్వారానే వారి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది అని పేర్కొన్నారు.మండల విద్యాశాఖ అధికారి పాపమ్మ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక విద్యా సౌకర్యాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐఈఆర్ పి చిన్నపాక రాము మాట్లాడుతూ.. పిల్లల గుర్తింపు ప్రక్రియ, నమోదు విధానం మరియు కేంద్రాల ద్వారా అందే ఫిజియోథెరపీ వంటి సేవలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులను భవిత కేంద్రాల్లో నమోదు చేయించారు.ఈ కార్యక్రమంలో బాపునగర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బిక్షపతి, అశోక్, ఎంఆర్సీ సిబ్బంది అశోక్, స్వప్న, యాదగిరి, సిఆర్పీలు సంపత్, స్వామి, బాలు, శిల్ప, దివ్యాంగ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విఓఏల సమస్యను పరిష్కరించిన ప్రభుత్వ విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29:**యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో విఓఏలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్యను బుధవారం రోజు మర్యాద పూర్వకంగా కలసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ విప్ కు పెళ్ల బుచ్చుకున్నారు. వెంటనే స్పందించిన విప్ సంబంధించిన అధికారులకు చరవాణిలో మాట్లాడుతూ ఇబ్బందులకు గురి చేస్తూ , సమస్యకు కారణం అవుతున్న వారి పై చర్యలు తీసుకోవాలని స్థానిక శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ఆదేశించారు. దీంతో బీర్ల అయిలయ్యకి విఓఏలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రహదారి భద్రతా చర్యలు కీలకమైనవి...

- రోడ్లకు ఇరువైపులా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.
- సంబంధిత అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29**జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడం , విలువైన ప్రాణాలను కాపాడటానికి పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం రోజు కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ , ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ , అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ , ట్రాఫిక్ డిఎస్పీ ప్రభాకర్ రెడ్డి , జిల్లా స్థాయి అధికారులు , జాతీయ రహదారుల అధికారులు , ఇంజనీరింగ్ , రవాణా అధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని , ప్రతి శాఖ సమిష్టిగా పని చేయాలని సూచించారు. మానవ తప్పిదాలు , వాహనాలు , అత్యధిక వేగం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్ , స్టడ్స్ , స్పీడ్ లిమిట్ , సూచిక బోర్డులు , బ్లింకర్స్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని , వేగ పరిమితిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సీటు బెల్టు , హెల్మెట్ ధరించే విధంగా చూడాలన్నారు. విజయవాడ , వరంగల్ హైవే పై ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లడుతూ అవసరం ఉన్నచోట స్పీడ్ లిమిట్ బోర్డ్స్ , లైటింగ్ , భారి కేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , ఆర్ అండ్ బి అధికారి సరిత , ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణా , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మంథని వ్యాపార అభివృద్ధి కోసమే రోడ్డు నిర్మాణం.

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి.:సె గ్గం రాజేష్.



**మంతిని. మన ప్రజావాణి.** మంథని పట్టణాన్ని వ్యాపార కేంద్రంగా మార్చే లక్ష్యం తోటే ప్రభుత్వం రోడ్డు నిర్మాణ పనులు చేపడుతుందని కాంగ్రెస్ నాయకుడు సె గ్గం రాజేష్ అన్నారు ఈరోజు మంథని గంగా ఒడ్డున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణ ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా పట్టణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన అన్నారు గత ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు మెగా కంపెనీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించి రైతుల కడుపు కొట్టారు గంగపై నిర్మిస్తున్న బ్రిడ్జి రోడ్డు పూర్తయితే మంథని పట్టణం వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అడుగులు వేస్తున్నారు ప్రతిపక్షాలకు గట్టిగా హెచ్చరిక జారి చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో పురుషోత్తం రెడ్డి ఓదెలు మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి లింగయ్య వేల్పుల రాజు పాపారావు శ్రీనివాస్ రాకేష్ బాబు ఓదెలు దిగంబర్ శ్రీను అనిల్ పాల్గొన్నారు

# పదో తరగతి ఫలితాల్లో దుగ్గొండి గురుకుల పాఠశాల ప్రభంజనం

● వంద శాతం ఉత్తీర్ణతతో విద్యార్థినుల ఘనత









**చెన్నారావుపేట ఏప్రిల్ 29 (ప్రజావాణి)** నేడు విడుదలైన పదో తరగతి ఫలితాల్లో చెన్నారావుపేట మండల కేంద్రంలోని దుగ్గొండి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినులు విశిష్ట ప్రతిభ కనబరిచారు. పరీక్షలకు హాజరైన విద్యార్థినులందరూ ఉత్తీర్ణత సాధించి, పాఠశాలకు 100 శాతం ఫలితాలను అందించి తమ ప్రతిష్టను చాటారు. పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు ?జి. కావ్య 600 మార్కులకు గాను 560 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది.?పి. ఐశ్వర్య: 543 మార్కులు?ఆర్. రుచిక: 538 మార్కులు?ఎమ్. ప్రణవి: 537 మార్కులు?ఎన్. అర్చన: 536 మార్కులు?ఎమ్. కీర్తన: 525 మార్కులు సాధించారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్ జి.జయలక్ష్మి ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థినుల కఠోర శ్రమ, ఉపాధ్యాయుల నిరంతర మార్గదర్శకత్వం మరియు తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ అద్భుత విజయం సాధ్యమైందని కొనియాడారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు.

# జర్నలిస్ట్ జగన్ మోహన్ రెడ్డి దారుణ హత్యపై WHRRC ఆందోళన - నిష్పక్షపాత దర్యాప్తు కోరింపు.

● బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి.

● వరల్డ్ హ్యూమన్ రైట్స్ రిసెర్చ్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు పి. రమేష్ బాబు.



**చిత్తూరు:** జిల్లాలోని వి.కోట మండల ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి అత్యంత దారుణంగా హత్యకు గురవ్వడం పట్ల వరల్డ్ హ్యూమన్ రైట్స్ రిసెర్చ్ కౌన్సిల్ (WHRRC). ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పి. రమేష్ బాబు తీవ్ర దిగ్భ్రాంతిని, నిరసనను వ్యక్తం చేశారు. ఈ అమానుష ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పి. రమేష్ బాబు మాట్లాడుతూ.. సమాజంలోని అక్రమాలను ప్రశ్నిస్తూ, నిజాలను నిర్భయంగా రాసే విలేకరులపై ఇలాంటి దాడులు జరగడం మానవ హక్కుల ఉల్లంఘనే కాకుండా, ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభమైన పత్రికా స్వేచ్ఛను కాలరాయడమేనని, ఈ హత్యను పత్రికా స్వేచ్ఛపై దాడి మరియు మానవ హక్కుల ఉల్లంఘనగా పరిగణిస్తూ, జాతీయ మానవ హక్కుల కమిషన్‌లకు (NHRC) అధికారికంగా ఫిర్యాదు చేశామని, కమిషన్ ద్వారా స్వతంత్ర విచారణకు మరియు ప్రభుత్వ నివేదికకు డిమాండ్ చేశామని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఒక జర్నలిస్టును ఇలా కిరాతకంగా చంపడం అత్యంత హేయమైన చర్య అని పేర్కొన్నారు. 1). జగన్మోహన్ రెడ్డి గారి హత్యకు కారకులైన నిందితులను వెంటనే గుర్తించి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలి. 2).బాధిత విలేకరి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే భారీ ఆర్థిక సాయం ప్రకటించి, ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలి. 3). రాష్ట్రంలో జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని (Journalist Protection Act) తీసుకురావాలి. నిజాయితీగా పనిచేసే విలేకరులకు రక్షణ లేకపోతే సమాజంలో అరాచకాలు పెరిగిపోతాయని, హంతకులకు వెనుక ఎంతటి వారున్నా విడిచిపెట్టకూడదని పి. రమేష్ బాబు ప్రభుత్వాన్ని, పోలీసు యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# పది ఫలితాల్లో సిద్ధార్థ విద్యార్థుల రికార్డు విజయం!

● మెరిసిన సిద్ధార్థ ఆణిముత్యాలు.. 99 శాతం ఉత్తీర్ణతతో ప్రభంజనం!











**చెన్నారావుపేట ఏప్రిల్ 29 (ప్రజావాణి)** పదో తరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులు తమ విద్యా సత్తాను చాటుకున్నారు.బుధవారం విడుదలైన ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి తమ ప్రత్యేకతను చాటుకున్నారని విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి సగర్వంగా ప్రకటించారు.మొత్తం 139 మంది విద్యార్థులలో 99 శాతం మంది ఉత్తీర్ణులై ఘనవిజయం సాధించారు. వీరిలో నాంపల్లి అక్షయ (570) మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, ముద్దునూరు మానస (561) అక్కినపల్లి అనీష్ (546) మేడి సహస్ర గౌడ్ (544) భూక్య చిరంజీవి (541) మార్కులతో సత్తా చాటారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో చైర్మన్ మాట్లాడుతూ.. విద్యార్థుల కఠోర శ్రమ, ఉపాధ్యాయుల అంకితభావమే ఈ విజయానికి పునాది అని కొనియాడారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ వీరమల్ల మాధవ రెడ్డి, ప్రిన్సిపల్ అండెం కరుణాకర్ రెడ్డి,ఏవో మోతె ఇంద్రసేన రెడ్డి,ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినందించారు.

# ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్,టి జె ఎం యు యూనియన్ ఖమ్మం బ్రాంచి ప్రారంభోత్సవ ఆహ్వానం.

● మే 3న జిల్లా కార్యాలయం ప్రారంభం: ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఐ ప్రభాకర్ వెల్లడి



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం వచ్చే నెల మే 03 వ తేదీన ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవండతెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ జిల్లా బ్రాంచి కార్యాలయం ప్రారంభం సందర్భంగా ఈ నెల 30వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు గట్టయ్య సెంటర్ మహారాష్ట్ర బ్యాంక్ పైన ఖమ్మం 2 వ ఫ్లోర్ లో నూతన కార్యాలయం నందు ప్రెస్ మీట్ నిర్వహించనున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఐ. ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమములో ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.వచ్చే నెల 03 వ తేదీన ప్రారంభోత్సవం తదుపరి ఈ వేదికలో ప్రజలు,బాధితులు, రాజకీయ ప్రముఖులు,విద్య,వైద్య, చట్టం,న్యాయం వివిధ శాఖల అధికారుల నిర్లక్ష వైఖరి పై అన్యాయాన్ని నిలదీసే వేదికగా అణచి వేరే లక్ష్యంతో ఈ వేదికను నిలబెట్టే దిశగా అడుగులు వేస్తుందని వారు తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, ఎలాంటి సమస్యలకు అయినా ఈ వేదికను ప్రజలు విధిగా వినియోగించుకొని ప్రభుత్వ విధానాలు అమలుపై మా ప్రెస్ క్లబ్ నుండి ప్రభుత్వానికి మీ సమస్యలను చేరవేసే విధంగా వ్యవహరిస్తుందని వారు తెలిపారు.ఈ ప్రెస్ క్లబ్ కార్యకలాపాలు, జర్నలిస్టుల భాగస్వామ్యం, సంఘ అభివృద్ధి వంటి అంశాలపై విస్తృత చర్చ జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ ప్రెస్ క్లబ్ లో ప్రతి సంవత్సరం ఎన్నికలు నిర్వహించడం,నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం,జర్నలిస్టులకు గౌరవం,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రెస్ క్లబ్ బాధ్యతలు,సమాన అర్హతలు,ప్రెస్ క్లబ్ నుండి సౌకర్యాలు ఏ సిడనాన్ ఏసి,వైఫై ఫ్రీ కనెక్షన్,మరుగు దొడ్లు,ఫ్రీ మినరల్ వాటర్,ఇతరమైన సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంతో నే ఈ నిర్మాణం చేయడం జరుగింది. అదేవిధంగా నూతన సభ్యత్వాల నమోదు, కార్యక్రమాల రూపకల్పన వంటి అంశాలు కూడా సమావేశంలో చర్చకు రానున్నాయి. జిల్లాలోని అన్ని మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని అధ్యక్షులు ఐ. ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# కరాటే గ్రేడింగ్ బెల్ట్ టెస్ట్ లో విద్యార్థుల ప్రతిభ చూపించిన బెల్ట్ సర్టిఫికెట్లు విద్యార్థులకు పంపిణీ

● జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.కె జలీల్ ఆధ్వర్యంలో సమ్మర్ స్పెషల్ కరాటే క్యాంప్








**జమ్మికుంట ఏప్రిల్ 29 (ప్రజావాణి):**న్యూ కాకతీయ మోడల్ స్కూల్ ఆవరణంలోని నిర్వహించినగ్లోబల్ శోటోకాన్ కరాటే డు ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.కె జలీల్ ఆధ్వర్యంలో సమ్మర్ స్పెషల్ కరాటే క్యాంప్ . తో .25. కరాటే గ్రేడింగ్ బెల్ట్ టెస్ట్ ప్రోగ్రాంలో పాల్గొని విద్యార్థుల ప్రతిభ చూపించి బెల్ట్ సర్టిఫికెట్ తీసుకోవడం జరిగింది. కరాటే విద్యార్థులు చదువుతోపాటు అన్ని క్రీడా రంగాలలో రాణించాలని మంచి క్రమశిక్షణతో ఉండాలంటే కరాటే ప్రతి విద్యార్థికి ప్రతి తల్లిదండ్రులు మీ ఇంటి అమ్మాయిలకి ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్పించాలి అని అన్నారు ఎందుకంటే సమాజంలో ఎప్పుడు ఎక్కడ ఏమి జరుగుతుంది తెలియదు కాబట్టి అమ్మాయిలకి సెల్ఫ్ డిఫెన్స్ కోసం కరాటే నేర్చుకోవడం వల్ల మీ ఇంటి అమ్మాయిలకి ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించండి అవసరం అని మాట్లాడారుగాపాల్గొన్నారుమున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ హుజురాబాద్ మండల్ ఎంఈఓ వి శ్రీనివాస్ ఎస్సీ మాజి చైర్మెన్ బండ శ్రీనివాస్ బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర అధ్యక్షులు ముజాహిద్ హుసేన్ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పెన్షనర్స్ జిల్లాశాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ 12వార్డ్ కౌన్సిలర్ వర్ధినేని రవీందర్ రావు,17వ వార్డ్ కౌన్సిలర్ మహమ్మద్ ఖాలీద్ హుసేన్, 15వ వార్డు కౌన్సిలర్ వెంకట్ కొలిపాక సమ్మయ్య న్యూ కాకతీయ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి రాజ్ కుమార్ డైరెక్టర్ గోపాల్ డైరెక్టర్ వెంగళరావు మహాత్మ జ్యోతిరావు పూలే మాజీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ కరాటే మాస్టర్ భగవత్ కాజీపేట్ మల్లేష్ గోస్కుల నాగమణి మధు కరాటే అధ్యక్షుడు అంబాల ప్రభు ప్రభాకర్. అభినందించారు.

# క్రీడలతోనే యువతలో చైతన్యం: దాసరి ఉష

● జై యుగం కప్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగింపు



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 29:** నియోజకవర్గ వ్యాప్తంగా గత 15 రోజులుగా బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ శ్రీమతి దాసరి ఉష ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిబా పూలే--అంబేద్కర్ జై యుగం కప్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారం విజయవంతంగా ముగిసింది.ఓదెల మండల పరిధిలోని కనగర్తి పాఠశాల మైదానంలో ఆర్గనైజర్లు కళ్యాణం మహేష్, మద్దికుంట సురేష్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్‌లో కొలనూర్ సందీప్ జట్టు, కొమ్మిరె అనిల్ జట్టు తలపడగా, కొలనూర్ జట్టు విజేతగా నిలిచి షీల్డ్‌తో పాటు రూ.10,000 నగదు బహుమతిని అందుకుంది. రన్నరప్‌గా నిలిచిన కొమ్మిరె జట్టు షీల్డ్‌తో పాటు రూ.5,000 నగదు బహుమతిని సొంతం చేసుకుంది.అలాగే సుల్తానాబాద్ టౌన్ పరిధిలో నిర్వహించిన పోటీలలో 8వ వార్డు జట్టు విజేతగా, 6వ వార్డు జట్టు రన్నరప్‌గా నిలిచాయి.ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నియోజకవర్గంలోని యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్ నిర్వహించినట్లు తెలిపారు. జ్యోతిబా పూలే మరియు డా. బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు గుర్తింపుగా "జై యుగం కప్" పేరుతో పోటీలు నిర్వహించడం సంతోషకరమన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కనగర్తి సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి-కుమార్, ఉప సర్పంచ్ మచ్చ సాయి రాణి, కొలనూరు సర్పంచ్ పల్లె కనకయ్య, బీఆర్ఎస్ గ్రామ వైస్ ప్రెసిడెంట్ పిట్టల సదయ్య, మాజీ ఎంపీటీసీ చొప్పరి రాజయ్య, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి లక్ష్మణ్, వార్డు సభ్యులు కుమార్, అమర్, అసెంబ్లీ ఆర్గనైజర్ మాలిక్, సాతూరి అనిల్, బండా నిఖిల్, దొడ్డి అశోక్, పరికిపండ్ల రామ్, పెండెం కుమార్ తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అప్రమత్తత పెంచాలి

● పుంగనూరు, చౌడేపల్లి పోలీస్ స్టేషన్లలో డీఐజీ ఆకస్మిక తనిఖీ





**మన ప్రజావాణి అన్నమయ్య జిల్లా ఏప్రిల్ 29**చౌడేపల్లి, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో సిబ్బంది గౌరవంగా ప్రవర్తించడం అత్యంత ముఖ్యమని కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ పేర్కొన్నారు. ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా తక్షణమే పరిశీలించి, చట్టపరంగా త్వరితగతిన న్యాయం అందించాలన్నారు. బుధవారం ఆయన అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్‌తో కలిసి పుంగనూరు, చౌడేపల్లి పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీ సందర్భంగా స్టేషన్లలో నిర్వహణ విధానం, శాంతిభద్రతల పరిస్థితి, నేర నియంత్రణ చర్యలను సమీక్షించారు. రికార్డులు, పెండింగ్ కేసులను పరిశీలించి, కేసుల విచారణ వేగవంతం చేయాలని సూచించారు. పుంగనూరు స్టేషన్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్, లాకప్, రైటర్ విభాగాలను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.అవగాహన కార్యక్రమాలకు ప్రాధాన్యం ప్రజల్లో చైతన్యం పెంపొందించడం ద్వారా నేరాలను తగ్గించవచ్చని డీఐజీ అభిప్రాయపడ్డారు. మహిళా పోలీసులతో కలిసి పాఠశాలలు, ప్రజా ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా సైబర్ మోసాలు, మాదకద్రవ్యాల వినియోగం, బాల్యవివాహాలు, మహిళలపై నేరాలపై విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. 'శక్తి యాప్' వినియోగాన్ని ప్రజల్లో పెంచాలని పేర్కొన్నారు.సీసీ కెమెరాలు తప్పనిసరి నేరాల నివారణలో సీసీ కెమెరాలు కీలకమని, వ్యాపార సంస్థలు, అపార్ట్‌మెంట్లలో వాటిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే రాబోయే లోక్ అదాలత్‌లో కేసులు రాజీ ద్వారా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ ఈ-చలాన్ల పెండింగ్‌ను తగ్గించడంపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి డీఎస్పీ బి. పావని, సీఐలు సుబ్బరాయుడు, సాయి ప్రసాద్, ఎస్ఐలు అన్సర్ బాషా, రమణ, చిన్నరెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# డివిజన్ కేంద్రమైన పలాస లోని మెడికల్ ఏజెన్సీలు పై అధికారులు చర్యలు కోవాలి

- వైద్య రంగము లో. కీలక పాత్ర పోషిస్తున్న మెడికల్ ఏజెన్సీల్లో అవినీతి జరిగేందుకు ఆస్కారం ఉంది..
- నిబంధనలకు బిన్నంగా ఇక్కడ మందులు సరఫరా జరుగుతుంది.
- ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..

**పలాస ప్రజావాణి ప్రతినిధి :** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస జంట పట్టణాల్లో నీ ముందులు షాపులకు. మందులు అందించే మెడికల్ ఏజెన్సీలు తీరుపై అనుమానాలు వ్యక్తము అవుతున్నాయి.. నిజానికి వచ్చీరాని వైద్యము తో ఇక్కడ మందులు షాపుల్లో అక్రమ అమ్మకాలు జరుగుతున్నాయని వినియోగదారులు వాపోతున్నారు.. దేనికి తోడు గా వైద్య రంగంలో మెడికల్ ఏజెన్సీలు మందుల సరఫరా నుండి ఆరోగ్య సేవల సమన్వయం వరకు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ ఏజెన్సీల రకాలు, వాటి విధులు మరియు ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర కథనం ఇక్కడ ఉంది:

మెడికల్ ఏజెన్సీల రకాలు

మెడికల్ ఏజెన్సీలు ప్రధానంగా రెండు రకాలుగా ఉంటాయి..మందుల పంపిణీ ఏజెన్సీలు సరఫరా (Distributors): ఇవి ఫార్మా కంపెనీల నుండి మందులను భారీగా కొనుగోలు చేసి, రిటైల్ మెడికల్ షాపులు మరియు ఆసుపత్రులకు సరఫరా చేస్తాయి.

మెడికల్ కమ్యూనికేషన్ ఏజెన్సీలు వల్ల ఇవి వైద్య నిపుణులకు లేదా ప్రజలకు తాజా శాస్త్రీయ పరిశోధనలు మరియు పరిణామాలను చేరవేసే లక్ష్యంతో పనిచేస్తాయి.

ప్రధాన విధులు

సరఫరా గొలుసు నిర్వహణ: మందులు మరియు వైద్య పరికరాలు కొరత లేకుండా మార్కెట్‌లోకి వచ్చేలా చూడటం.




నాణ్యత నియంత్రణ: సరఫరా చేసే మందులు గడువు తేదీ (Expiry date) లోపు ఉన్నాయని మరియు సరైన నిల్వ ప్రమాణాలు పాటిస్తున్నారని నిర్ధారించడం.

సమాచార మార్పిడితో పాటు కొత్తగా మార్కెట్లోకి వచ్చిన మందుల గురించి వైద్యులకు అవగాహన కల్పించడం.

ప్రస్తుత సవాళ్లు మరియు వార్తలు

ఇటీవల మెడికల్ ఏజెన్సీల పనితీరుపై ప్రభుత్వం మరియు నిఘా పెరగాలి..ఇక్కడ తనిఖీలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో డ్రగ్ కంట్రోల్ అధికారులు మెడికల్ ఏజెన్సీలపై ఆకస్మిక దాడులు చేసి. నకిలీ మందుల విక్రయాలు లేదా లైసెన్స్ నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు తీసుకకోవాలి.. కాని పలాస అలా నిబంధనలు అమలు కావడము లేదు అన్న విమర్శలు ఉన్నాయి. ఇక్కడ మెడికల్ ఏజెన్సీలు నిర్వహంలో అవినీతి ఆరోపణలు:కొన్ని సందర్భాల్లో ప్రభుత్వ వైద్య శాఖల్లో మందుల కొనుగోలులో భారీ ఎత్తున అవినీతి జరిగినట్లు ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి.

న్యాయ వివాదాలు: ఏజెన్సీల లైసెన్నులు లేదా పన్నులకు సంబంధించి కోర్టుల్లో కూడా అనేక కేసులు విచారణలో ఉన్నాయి.





ముగింపు

ప్రజారోగ్యంలో మెడికల్ ఏజెన్సీలు వెన్నెముక వంటివి. అయితే, ప్రజలకు నాణ్యమైన మందులు అందించేందుకు వీలుగా అధికారులు తనిఖీలు చేసి వాస్తవాలు బయటకు తేవాలని వినియాయగ దారులు పేర్కొంటున్నారు..

# నర్సిని పరిశీలించిన ఎంపీఓ రాము..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్సి ప్రతినిధి ఏప్రిల్ 29:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో బుధవారం రోజున నర్సిని ఎంపీఓ రాము పరిశీలించారు.. అనంతరం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ కు పలు సూచనలు చేశారు.. నాటిన మొక్కలను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, కాబట్టి మొక్కల వలన చాలా ఉపయోగాలు ఉన్నాయని మొక్కలు ఉంటే క్షేమం పరిశుభ్రంగా ఉంటాయని వర్షాలు కురుస్తాయని అలాగే పంటలు పుష్కలంగా పండుతాయి అని రైతులు ఎల్లవేళలా చల్లంగా ఉంటారని అన్నారు.. ఎంపీఓ రాము తో పాటు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి









**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 29:** పెద్దపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వివాహాలు మరియు శుభకార్యాలకు మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి హాజరై నూతన దంపతులను, చిన్నారులను ఆశీర్వదించారు. పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్, ఓదెల, ఎలిగేడు పరిసర ప్రాంతాల్లో జరిగిన వివాహాలు, శుభకార్యాలలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొన్న కార్యక్రమాలు ఇలా ఉన్నాయి:రాఘవపూర్‌లోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో సదయ్య--రజిత దంపతుల కుమారుడి వివాహం;మడక గ్రామానికి చెందిన పూసాల సారమ్మ--కొమురయ్య దంపతుల కుమార్తె వివాహం (మారుతి ఫంక్షన్ హాల్, ఓదెల); పెగడపల్లి గ్రామానికి చెందిన ఆగోలపు శారద--కిష్టయ్య దంపతుల కుమారుడి వివాహం;పెద్దకల్వల గ్రామానికి చెందిన పర్సన్ పద్మ--మల్లేశం దంపతుల కుమార్తె చెవులు కుట్టించే కార్యక్రమం;గుండ్లపల్లి గ్రామానికి చెందిన అన్నారపు స్వరూప--శ్రీనివాస్ దంపతుల కుమార్తె వివాహం (ఎస్‌వీఆర్ గార్డెన్స్, సుల్తానాబాద్); సుల్తానాబాద్‌కు చెందిన చింతల సునీత--రవీందర్ రెడ్డి (ఎస్‌వీఎస్ బ్రిక్స్) దంపతుల కుమార్తె వివాహం (నటరాజ్ ఏసీ ఫంక్షన్ హాల్, కరీంనగర్);రాములపల్లి గ్రామానికి చెందిన కోమల్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమం. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన దాసరి మనోహర్ రెడ్డి, నూతన దంపతుల భవిష్యత్తు ఆనందమయం కావాలని ఆకాంక్షించారు.

# సాధాబైనామా దరఖాస్తులు 45 రోజుల్లో పరిష్కారం

- త్వరలో ఇందిరమ్మ ఇండ్ల రెండవ దశ ప్రారంభం
- ఖమ్మం రూరల్ మండలం ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన అన్ని దరఖాస్తులను మూడు నెలల కాలం లోపు పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు అండగా నిలుస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే అధికారులే ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలనే లక్ష్యంతో పరిపాలన కొనసాగుతోందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరిట 99 రోజుల పాటు విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పాలేరు నియోజక వర్గ పరిధిలోని గ్రామాలు, మున్సిపాలిటీ లను క్లస్టర్లుగా విభజించి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు వ్యక్తిగతంగా ఉన్న సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించే విధంగా ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతోందన్నారు.

ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలను వారం రోజుల్లోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను గరిష్టంగా మూడు నెలలలోగా తప్పనిసరిగా పరిష్కరించేందుకు కట్టుదిట్టమైన ప్రణాళికతో పనిచేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. న్యాయబద్ధమైన ప్రతి దరఖాస్తును తప్పకుండా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గతంలో పదేళ్లపాటు పాలన చేసిన వారు ప్రజల కష్టాలను పట్టించుకోలేదని విమర్శిస్తూ, ధనిక రాష్ట్రంగా ఉన్నప్పటికీ పేదలకు ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన చేయలేదన్నారు.






కానీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, ఆరెంపుల గ్రామానికి 109 ఇళ్లు కేటాయించినట్లు తెలిపారు. రూరల్ మండలం పరిధిలోని 12 గ్రామ పంచాయతీల్లో అభివృద్ధికి గత రెండున్నర సంవత్సరాల్లో 386 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరి వేసుకున్నట్లేనని రైతులను భయపెట్టిన పరిస్థితులను గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు పూర్తి మద్దతుగా నిలుస్తోందన్నారు. వరి పంటకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందిస్తున్నా మని తెలిపారు. అలాగే గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి పది సంవత్సరాలు పట్టిందని, ప్రస్తుత ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే మొత్తం 20,656 కోట్లతో సుమారు 25 లక్షల మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని అన్నారు.

ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేయడం వల్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, ప్రతి ప్రజాదర్బార్‌లో అధికంగా ఇళ్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. గతంలో ధరణి పేరుతో ఏర్పడిన సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరించామని పేర్కొన్నారు.న్యాయమైన సాధా బైనామా దరఖాస్తులను రాబోయే 45 రోజుల్లో పరిష్కరించనున్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా కొత్త ఆసరా పెన్షన్ల మంజూరు, రేషన్ కార్డుల జారీ వంటి అంశాలను సానుకూలంగా పరిశీలించి అర్హులకు అందించేందుకు



చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే త్వరలో ఇందిరమ్మ ఇండ్ల రెండవ దశను ప్రారంభించి మరింతమంది అర్హులైన పేదలకు గృహ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు ప్రతి క్లస్టర్‌లో వచ్చిన దరఖాస్తులను నమోదు చేసి, వారం, నెల, మూడు నెలల వ్యవధిలో పరిష్కరించేలా ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి దరఖాస్తును డిజిటల్‌గా నమోదు చేసి పారదర్శకంగా పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్., విద్యుత్ శాఖ, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు, అడిషనల్ ఎస్పీ, జిల్లా అధికారులు,ఆర్డీఓ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో సత్తా చాటిన మాంటిస్సోరి పాఠశాల

- 575 మార్కులతో మందమర్రి టాపర్ గా ఎ.ఆశ్రిత




**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 29:** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు బుధవారం రోజు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి 2025-2026 సంవత్సర పరీక్ష ఫలితాలలో అగ్రగామి స్థానంలో నిలిచారు. ప్రతి సంవత్సరం వారి స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అగ్రస్థాయిలో నిలుస్తున్న సంస్థ మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్. ఏ. అశ్రిత 575 మార్కులతో మందమర్రి పట్టణ టాపర్ గా నిలిచింది. అదే బాటలో బి.శ్రీనిధి 564, ఆర్. యశస్రీ 564, ఏ. అలేఖ్య 563, డి .సహస్ర శ్రీ 557, ఏ. అక్షయ 537, పి. సహస్ర 536, ఆర్. రవితేజ 532 మార్కులతో ముందంజలో ఉన్నారు. పాఠశాలకు వన్నెతెచ్చిన విద్యార్థులను, వారి భవిష్యత్తు కోసం కృషి చేసిన అధ్యాపక బృందానికి పాఠశాల కరస్పాండెంట్ పోలు శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ పోలు సుజాత అభినందనలు తెలియజేశారు.

# పదవ తరగతి ఫలితాల్లో "చాణక్య" పాఠశాల ప్రభంజనం

- 555 మార్కులతో మండల టాపర్ గా వి. విరోనికా..
- 100% ఉత్తీర్ణతతో మండలంలో టాప్




**చిగురుమామిడి, ఏప్రిల్ 29 (మన ప్రజావాణి ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల కేంద్రంలోని చాణక్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పదవ తరగతి ఫలితాల్లో అద్భుత విజయాలను సాధిస్తూ, మండలంలోనే తన ఆధిపత్యాన్ని చాటుకుంది. నిన్న వెలువడిన పదవ తరగతి ఫలితాలలో పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో సత్తా చాటి "చాణక్య"




విద్యాసంస్థ పేరును మారు మోగించారు.

ఈ ఫలితాల్లో పాఠశాలకు చెందిన విద్యార్థిని వి. విరోనికా 555 మార్కులు సాధించి మండలంలోనే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా (మండల టాపర్) నిలిచింది. విరోనికతో పాటు ఇతర విద్యార్థులు కూడా భారీ స్కోర్లతో ప్రతిభ చాటారు.

కె. ప్రశాంతి: 524 మార్కులు

యం. అశ్విత: 510 మార్కులు

బి. కావ్యశ్రీ: 510 మార్కులు

పి. రిత్విక్: 508 మార్కులు

జి. సంధ్య: 507 మార్కులు సాధించారు. విద్యార్థుల అద్భుత ఫలితాల పై పాఠశాల కరస్పాండెంట్ ఆడెపు రవీందర్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థుల కఠోర శ్రమ, ఉపాధ్యాయుల క్రమశిక్షణతో కూడిన బోధన మరియు తల్లిదండ్రుల నిరంతర సహకారం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన కొనియాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడమే లక్ష్యంగా తమ పాఠశాల పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఇంతటి మంచి ఫలితాలు సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని పలువురు ప్రముఖులు,విద్యావేత్తలు చాణక్య పాఠశాల విద్యార్థుల ప్రతిభను అభినందించారు.

# శాంతియుతంగా సర్వసభ్య సమావేశం



**మన ప్రజావాణి చౌడేపల్లి ఏప్రిల్ 29 :** మండల సర్వసభ్య సమావేశం శాంతియుత వాతావరణం లో జరిగింది. ఈ కార్యక్రమం మండల పరిషత్ ఉపాధ్యక్షులు నరసింహాయాదవ్ ఆద్వర్యం లో జరిగింది. ఈ కార్యక్రమ నిర్వహణ మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి లీలామాధవి ఆద్వర్యం లో శాంతియుతంగా జరిగినది. ఈ సందర్భముగా నరసింహాయాదవ్ మాట్లాడుతూ ఏవైనా పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్ లో ఉంటే వెంటనే చేయించుకోవాలని యం.పి.టీసిలు దగ్గరుండి ప్రజలకు తెలియజేయాలని మంచినీటి కొరత లేకుండా చూడాలని,ఓవర్ హెడ్ ట్యాంకులకు పైపులైన్ కనెక్షన్ ఇవ్వాలని తెలియజేశారు. గ్రామాలలో నీటి యద్దడి రాకుండా చూడాలని,రైతుభరోసా కేంద్రాల ద్వారా సరైన సమయం లో ఎరువులు,విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాడి పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశామని, గాలికుంటు నివారణ టీకాలు అందించామన్నారు. ప్రభుత్వం వారు ఆరోగ్య శాఖ పై దృష్టిపెట్టారని, ప్రతి ఒక్కరికి అభా కార్డుల ద్వారా చికిత్స అందిస్తున్నామని, దీని వలన చికిత్స కు సంబందించిన వివరాలు డిజిటలైజేషన్ అవుతాయని,అందులో ఆరోగ్య సమస్యలు, వాడిన మందులకు సంబందించిన వివరాలు అన్ని ఉంటాయని డాక్టర్ మోనా తెలియజేశారు. మండల తాహాశిల్దార్ పార్వతి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్రీ హోల్డ్ భూముల పై సమగ్ర విచారణ జరుగుతుందని,మన మండలం లోని లద్దిగం, పెద్దయల్లకుంట్ల,పందిళ్ళపల్లి రెవిన్యూ గ్రమాలలో రీ సర్వే జరుగుతుందని, మీ భూమికి సంబందించిన పత్రాలు, అధికారులకు చూపించీ అధికారులకు సహాకరించాలన్నారు. అంతే కాకుండా జనాబా స్వీయ గణన జరుగుతుందని, త్వరలో అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి 35 రకాల ప్రశ్నలతో గణన చేస్తారన్నారు. అలాగే ఓటర్లుగా ఎవరైనా నమోదు చేసుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమానికి మండల అధికారులు,నలుగురు యం.పి.టి.సి లు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో కృష్ణవేణి విద్యార్థులు ప్రభంజనం






**రాయికల్ ;ఏప్రిల్ 29 (ప్రజావాణి):**రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన 2025-26 విద్యా సంవత్సరం పదవ తరగతి వార్షిక ఫలితాల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.పాఠశాల నుండి 58 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 58 విద్యార్థులు ఉత్తీర్ణులై 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. జూపెల్లి సాయి అగస్త్యన్ 571/600,కాసేటి అశ్విత్ తేజ 571/600 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి స్థానం,మండల స్థాయిలో రెండవ స్థానంలో నిలిచారు.ఎన్.స్ఫూర్తి 568/600,ఎం.ప్రణయశ్రీ 568/600 సాధించి రెండవ స్థానంలో నిలిచారు.పాఠశాలలో మొత్తం విద్యార్థులు 58 మంది పరీక్షకు హాజరుకాగా 34 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు, ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ రావు, ఉపాధ్యాయ బృందం అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ విజయానికి సహకరించిన పోషకులకు,ఉపాధ్యాయ బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# యువతకు ఉపాధి దిశగా అడుగు -- ఉచిత వొకేషనల్ శిక్షణ ప్రారంభం



**మన ప్రజావాణి । పినపాక నియోజకవర్గం । ఏప్రిల్ 29:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు కీలకమైన అడుగు పడింది. పాల్వంచ నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో మహిళా సాధికార కేంద్రంలో ఉచిత వొకేషనల్ శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా పురుషులకు వెల్డింగ్, ఎలక్ట్రికల్, ఫిట్టర్ కోర్సులు 6 నెలల పాటు నిర్వహించనుండగా, రిఫ్రిజిరేషన్ ఙ ఏసీ, సోలార్ సంబంధిత కోర్సులు 4 నెలల కాలవ్యవధిలో అందించనున్నారు. మహిళల కోసం కంప్యూటర్, ట్యాలీ, బ్యూటిషియన్, టైలరింగ్ కోర్సులు 3 నెలల పాటు అందుబాటులో ఉంచారు.ఈ కోర్సులకు 8వ తరగతి నుండి ఐటీఐ, డిగ్రీ వరకు అర్హత కలిగిన 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత దరఖాస్తు చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు నెలకు రూ.1000 నుంచి రూ.1250 వరకు స్టైపెండ్ కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు సమీప పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తులు సమర్పించాలని ఆళ్లపల్లి ఎస్సై ఎం. సోమేశ్వర్ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక యువత నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి వైపు ముందడుగు వేయాలని అధికారులు ఆకాంక్షించారు.

# పదవ తరగతి ఫలితాల్లో గుల్లకోట పాఠశాల ప్రభంజనం

- 100 శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు






**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి ఏప్రిల్ 29 (ప్రజావాణి):**తెలంగాణ ప్రభుత్వం బుధవారం రోజున అధికారికంగా విడుదల చేసిన ఎస్ఎస్సి ఫలితాల్లోజగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ ఏడాది పాఠశాల నుండి పరీక్షలకు హాజరైన 36 మంది విద్యార్థులూ ఉత్తీర్ణత సాధించి, 100 శాతం ఫలితాలతో పాఠశాల గౌరవాన్ని చాటిచెప్పారు. పాఠశాల స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల ఎన్ సంజన (546 మార్కులు) ప్రథమ స్థానం, ఎస్ శ్రీకాంత్, సిహెచ్ అలోక్ వర్ధన్ (531 మార్కులు - ఉమ్మడిగా) ద్వితీయ స్థానం, ఎల్ సిద్ధు (530 మార్కులు)తృతీయ స్థానం సాధించారు. వీరితో పాటు కె మహిత (529), సిహెచ్ అక్షయ (526), ఎ వైష్ణవి (521), కె వైశాలి (514) మార్కులు సాధించి 500 మార్కుల క్లబ్‌లో నిలిచారు. పాఠశాలకు మంచి పేరు తెచ్చిన విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని స్థానిక గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అత్యధిక మార్కులు సాధించిన సంజన, శ్రీకాంత్, అలోక్ వర్ధన్, సిద్ధూలతో పాటు ప్రధానోపాధ్యాయులు మునిందర్ ను సర్పంచ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేటుకు దీటుగా ఫలితాలు సాధించడం గర్వకారణమని విద్యార్థుల కష్టానికి, ఉపాధ్యాయుల కృషికి ఈ ఫలితాలే నిదర్శమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అరిగెల జయవ్వ రవి, వార్డ్ సభ్యులు మూల ప్రశాంత్, బిసగోని అంజలి, తిరుపతి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బిసగోని సత్యం, గొనె సంతోష్, గొనె సురేష్, జెల్లెల్ల కనకయ్య, ఎన్ నరసింహ చారి, శనిగారపు రవి, గాలేటి శ్రీనివాస్, ఏ ఏ పీ సి చైర్మన్ పి భవాని గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పదో తరగతి మండల టాపర్ గా పల్లవి



**రేగొండ,ఏప్రిల్ 28( ప్రజావాణి):**2025-26 విద్య సంవత్సరం నకు గాను వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండల కేంద్రంలోని వాణి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థిని వి.పల్లవి 600 మార్కులకు గాను 567 మార్కులు సాధించి మండల మొదటి ర్యాక్ లో నిలిచారు.రేగొండ ఎంజెపి బాయ్స్ పాఠశాలకు చెందిన విద్యార్థి కె.అరవింద్ 566 మార్కులు సాధించి రెండవ ర్యాంకు పొందగా,అదే పాఠశాలకు చెందిన పి.రాజ్ కుమార్,డి.శివ రుత్వీక్ లు 565 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచారు.మండల వ్యాప్తంగా ఉన్న 10 పాఠశాలల్లో 221 విద్యార్థులకు గాను 221 విద్యార్థులు పూర్తి స్థాయిలో ఉత్తీర్ణులైనట్లు మండల విద్యాధికారి ప్రభాకర్ తెలిపారు.

# సాయి మెరిట్ హైస్కూల్ లో విద్య కుసుమాల సందడి

- పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత.




**ముదిగొండ ప్రతినిధి ఏప్రిల్ 29 ప్రజావాణి:**ముదిగొండ మండలంలోని కమలాపురం గ్రామంలో విద్యాకుసుమాలు వికసించాయి. స్థానిక సాయి మెరిట్ హై స్కూల్ పదో తరగతి ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోంది. ఈ ఏడాది పరీక్షలకు హాజరైన 31 మంది విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, అత్యుత్తమ మార్కులతో పాఠశాల కీర్తిని దశదిశలా చాటారు. నూటికి నూరు శాతం ఫలితాలను సాధించడం ద్వారా ఈ పాఠశాల మండలంలోనే ఒక ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది.ప్రతిభావంతులైన విద్యార్థుల జాబితాలో బెజవాడ మానస 580 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచి అందరి ప్రశంసలు అందుకుంది. ఆమె అడుగుజాడల్లోనే నడుస్తూ కోయ హేమ 571 మార్కులతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. వీరిద్దరితో పాటు మరో 16 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం గమనార్హం. కేవలం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, అత్యధిక మార్కులతో మెరుగైన ఫలితాలు రావడం పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనంగా నిలుస్తోంది.ఈ విజయోత్సాహంపై పాఠశాల కరస్పాండెంట్ కందుల శంకరయ్య మరియు ప్రధానోపాధ్యాయుడు సూరంపల్లి వెంకటేశ్వర్లు స్పందిస్తూ విద్యార్థుల నిరంతర కృషి, ఉపాధ్యాయుల క్రమశిక్షణతో కూడిన బోధన, తల్లిదండ్రుల సహకారమే ఈ గెలుపుకు పునాదులని కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.బోధనలో నిబద్ధతను చాటుతూ విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు నారాయణ, నాగ బిక్షం, ప్రసన్న, శ్రీనివాస్ మరియు సాయి తమ శిష్యుల విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఫలితాల్లో మెరుగైన రికార్డులను సృష్టిస్తున్న సాయి మెరిట్ హై స్కూల్, ఈ ఏడాది కూడా తన విజయ పరంపరను కొనసాగించడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. తల్లిదండ్రులు సైతం తమ బిడ్డల ప్రతిభాను చూసి గర్వంగా సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు.

# జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులు అమలెక్కడ?

- అధికారుల నిర్లక్ష్యంపై హరిప్రసాద్ ఆగ్రహం



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 29**జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసుల అమలులో భాగంగా ప్రతి నెల నిర్వహించాల్సిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశాలు చౌడేపల్లి మండలంలో జరుగడం లేదని సెంటర్ ఫర్ యాక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు ఉత్తరాది హరిప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు.మదనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో దళిత గ్రామాల్లో అంటరానితనం, వివక్ష, మౌలిక వసతుల లోపాలు ఇంకా కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పున్నయ్య కమిషన్ సిఫారసుల ప్రకారం విద్య, శుభ్రత, తాగునీటి సౌకర్యాలు, వీధులు, వీధిలైట్లు, సీసీ రోడ్లు, స్మశానవాటికలు వంటి మౌలిక అవసరాలను కల్పించడంతో పాటు సామాజిక సమానత్వం పెంపొందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.అయితే మండల తహసీల్దార్ అధ్యక్షతన నిర్వహించాల్సిన ఈ కమిటీ సమావేశాలు నెల తరబడి జరగకపోవడం వల్ల దళితుల సమస్యలు పరిష్కారం కాని పరిస్థితి నెలకొంటోందని విమర్శించారు. దళితవాడల్లోనే నిర్వహించాల్సిన ఈ సమావేశాలను పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారుల సమన్వయం లోపించడంతో కమిషన్ సిఫారసులు అమలులో ఆలస్యం జరుగుతోందని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చౌడేపల్లి మండల పరిధిలోని దళిత గ్రామాల్లో విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించి సమస్యలకు పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు.

# పది ఫలితాల్లో ప్రగతి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ






**రాయికల్; ఏప్రిల్ 29(ప్రజావాణి):**బుధవారం విడుదలైన 2025-26 పదోతరగతి ఫలితాల్లో రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాల విద్యార్థులు రికార్డు స్థాయి ఫలితాలు సాధించి ప్రతిభ చాటుకున్నారు.పాఠశాల విద్యార్థిని చిలుక సహస్ర 575 మార్కులు సాధించి రాయికల్ మండల టాపర్‌గా నిలిచింది.అల్లకొండ సాయిరాం 572 మార్కులు, బిట్ల శ్రావ్య 571 మార్కులు,బందారపు హాశ్విక 570 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.మొత్తం 20 మంది విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించగా,63 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి పాఠశాల ఘనతను చాటారు.ఈ ఏడాది కూడా పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించిందని ప్రిన్సిపాల్ బాలె శేఖర్ తెలిపారు.విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం,తల్లిదండ్రుల సహకారమే ఈ విజయానికి కారణమని ఆయన పేర్కొన్నారు.విద్యార్థుల ఈ విశిష్ట విజయంపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం





**రాయికల్; ఏప్రిల్ 29 (ప్రజావాణి) :**రక్తదానం ప్రాణదానంతో సమానమని జగిత్యాల డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ నీలారపు శ్రీనివాస్ అన్నారు.బుధవారం రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ, మైతాపూర్ గ్రామ యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ నీలారపు శ్రీనివాస్, ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. డాక్టర్ నీలారపు శ్రీనివాస్ మాట్లాడుతూ రక్తదానం అనేది మనం చేయగలిగే అత్యంత గొప్ప సేవా అని,ఒక్క రక్తదానం ద్వారా ప్రమాదాల్లో గాయపడినవారు,శస్త్రచికిత్సలో ఉన్నవారు,ప్రసూతి స్త్రీలు, చిన్నపిల్లలు వంటి అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చునని వారు తెలిపారు.గ్రామంలోని 35 మంది రక్తదానం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సూపరిండెంట్ ఆఫ్ జనరల్ హాస్పిటల్ జగిత్యాల డాక్టర్ విజయ్, సర్పంచ్ తలారి నాగమణి- రాజేష్, వార్డు సభ్యులు బత్తిని శ్రీనివాస్,పరమేష్, కొల్లవేణు,నేమిళ్ల స్వామి రెడ్డి, బూస గంగమల్లయ్య, అనుమల్ల సత్యనారాయణ,దొంగ జితేందర్,సద్ది మహిపాల్ రెడ్డి,మోతుక్కూరి శ్రీనివాస్, రాజనాల మధు, అమరేందర్,శివనీతి గంగారెడ్డి,రక్త దాతలు, యువకులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రామాపురంకు చెందిన కుల బంధువు తిపిరిశెట్టి బసవయ్య గారి విశిష్ట దాతృత్వం

- కోకాపేట పెరిక కుల భవన నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం
- రాష్ట్ర అధ్యక్షుడు డా. గటిక విజయ్ కుమార్ కి చెక్ అందజేత
- అభినందనలు తెలిపిన రాష్ట్ర సంఘ నాయకులు




**చిలుకూరు ఏప్రిల్ 29 (ప్రజావాణి):**సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం రామాపురంకు చెందిన పెరిక కుల బంధువు తిపిరిశెట్టి బసవయ్య కోకాపేటలో నిర్మాణంలో ఉన్న పెరిక కుల ఆత్మగౌరవ భవనం కోసం రూ.1,00,000/- విరాళాన్ని ప్రకటించి, చెక్కును రాష్ట్ర అధ్యక్షుడు డా. గటిక విజయ్ కుమార్ కి ,రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మద్ద లింగయ్య, ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, అసోసియేట్ అధ్యక్షుడు సుంకరి ఆనంద్, పెరిక విద్యార్థి వసతి గృహం గౌరవాధ్యక్షులు శ్రీరామ్ దయానంద్ గార్ల సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు అందె శ్రీనివాస్, వసతి గృహ ప్రధాన కార్యదర్శి అచ్చా రఘు కుమార్, కార్యనిర్వక కార్యదర్శి అంకతి విజయకుమార్, సంక్షేమ సమితి ఆర్థిక కార్యదర్శి బోడపుంటి ప్రకాష్, ఎల్బీనగర్ జోన్ గౌరవాధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీనరసింహారావు పాల్గొని తిపిరిశెట్టి బసవయ్యకి కృతజ్ఞతలు తెలియజేశారు.భవన నిర్మాణ కమిటీ చైర్మన్ సుందరి వీరభాస్కర్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బంధు శ్రీధర్ బాబు బసవయ్యని అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

# జెర్రిపోతులగూడెంలో ఏఐటియుసీ నూతన కార్యవర్గం ఎన్నిక



**చిలుకూరు, ఏప్రిల్ 29(ప్రజావాణి):** మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో మంగళవారం సాయంత్రం సిపిఐ నాయకులు ఉద్దండు నారాయణ ఇంటి ఆవరణలో అన్ని కార్మిక సంఘాల సభ్యులు సమావేశమై గ్రామ ఏఐటీయూసీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా భయ్యా హుస్సేన్, ఉపాధ్యక్షులుగా తాటికొండ భూపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా షేక్ సుభాన్,డిప్యూటీ జనరల్ సెక్రటరీగా రెడపంగు వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా పారేపల్లి సత్యనారాయణ, కాంపాటి అనిల్ నంద్యాల వీరారెడ్డి, కోశాధికారిగా రణబోతు నరేందర్ రెడ్డి,గౌరవ సలహాదారులుగా అనంతు సత్యనారాయణ,షేక్ హుస్సేన్ లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బయ్యా హుస్సేన్ మాట్లాడుతూ కార్మిక హక్కుల రక్షణ, పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీలు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి అమలు చేసేందుకు బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తుందన్నారు.అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ జెర్రిపోతులగూడెం గ్రామ శాఖ పక్షాన నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జైస్వాల్ జోరు.. రికార్డుల హోరు.. 20వ సారి 50 స్కోరుతో దిగ్గజాల సరసన స్థానం



: రాజస్థాన్ రాయల్స్ యంగ్ సెన్సేషన్ యశస్వి జైస్వాల్ మరోసారి బ్యాట్‌తో తన సత్తా ఏంటో చూపించాడు. ఐపీఎల్ 2026లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 51 పరుగుల వీరోచిత ఇన్నింగ్స్ ఆడిన జైస్వాల్, రాజస్థాన్ రాయల్స్ చరిత్రలోనే అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. ఈ సీజన్‌లో యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీపై అందరి దృష్టి ఉన్నప్పటికీ, జైస్వాల్ మాత్రం తనదైన శైలిలో సైలెంట్ హీరోలా చెలరేగిపోతున్నాడు. తాజాగా సాధించిన ఈ ఫిఫ్టీతో రాజస్థాన్ తరపున అత్యధిక సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు చేసిన దిగ్గజాల జాబితాలో జైస్వాల్ చేరిపోయాడు.రాజస్థాన్ రాయల్స్ తరపున అత్యధిక సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు (50ం ఎషీతీవం) చేసిన ఆటగాళ్ల జాబితాలో యశస్వి జైస్వాల్ ఇప్పుడు మూడో స్థానానికి చేరుకున్నాడు. ఇప్పటివరకు 19 సార్లు ఈ ఘనత సాధించిన సీనియర్ ప్లేయర్ అజింక్యా రహానేను జైస్వాల్ అధిగమించాడు. కేవలం 75 ఇన్నింగ్స్‌లలోనే జైస్వాల్ 20వ సారి 50ం మార్కును దాటడం విశేషం. ప్రస్తుతం ఇతని కంటే ముందు జోస్ బట్లర్ (25 సార్లు), సంజు శాంసన్ (25 సార్లు) మాత్రమే ఉన్నారు. జైస్వాల్ ఉన్న ఫామ్‌ను చూస్తుంటే త్వరలోనే వీరిద్దరి రికార్డులను కూడా తుడిచిపెట్టేలా కనిపిస్తున్నాడు.రాజస్థాన్ రాయల్స్ తరపున అత్యధిక 50ం స్కోర్లు:

25 సార్లు -- జోస్ బట్లర్ (82 ఇన్నింగ్స్‌లు)
25 సార్లు -- సంజు శాంసన్ (144 ఇన్నింగ్స్‌లు)
20 సార్లు -- యశస్వి జైస్వాల్ (75 ఇన్నింగ్స్‌లు)
19 సార్లు -- అజింక్య రహానే (93 ఇన్నింగ్స్‌లు)
16 సార్లు --షేన్ వాట్సన్ (76 ఇన్నింగ్స్‌లు)

2500 పరుగుల మైలురాయికి చేరువలో యశస్వి జైస్వాల్ ఐపీఎల్ కెరీర్ ఇప్పుడు సరికొత్త శిఖరాలను తాకుతోంది. ఇప్పటివరకు ఆడిన 76 మ్యాచుల్లో జైస్వాల్ 2,472 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. మరో 28 పరుగులు చేస్తే ఐపీఎల్‌లో 2500 పరుగుల క్లబ్‌లో చేరిపోతాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఈ ఘనత సాధించిన అతికొద్ది మంది ఆటగాళ్లలో ఒకడిగా నిలుస్తాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 9 ఇన్నింగ్స్‌లలో 306 పరుగులు చేసిన జైస్వాల్, ఆ జట్టు తరపున రెండో అత్యధిక స్కోరర్‌గా కొనసాగుతున్నాడు.జైస్వాల్ -- రాజస్థాన్ సైలెంట్ హీర ప్రస్తుతం అందరి దృష్టి 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీపైనే ఉంది. కానీ మైదానంలో నిలకడగా రాణిస్తూ జట్టుకు విజయాలను అందిస్తున్నది మాత్రం జైస్వాల్. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా పవర్‌ప్లేలో జైస్వాల్ ఇచ్చిన ఆరంభం రాజస్థాన్ విజయానికి బాటలు వేసింది. వైభవ్ సూర్యవంశీ ఆకర్షణలో జైస్వాల్ ప్రతిభ మరుగున పడిపోతోందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కానీ జైస్వాల్ మాత్రం తన పని తాను చేసుకుంటూ రికార్డుల మీద రికార్డులు క్రియేట్ చేస్తున్నాడు.

# ప్లేఆఫ్స్ రేసు నుంచి ఆ 5 జట్లు అవుట్.



ప్రస్తుత సీజన్ కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ జట్లకు ఏమాత్రం కలిసి రావడం లేదు. కోల్‌కతా ఇప్పటివరకు ఆడిన 8 మ్యాచ్‌లలో కేవలం రెండింటిలో మాత్రమే విజయం సాధించి పాయింట్ల పట్టికలో వెనుకబడింది. మిగిలిన ఆరు మ్యాచ్‌ల్లోనూ గెలిస్తేనే ఆ జట్టుకు అవకాశాలు ఉంటాయి. అయితే, ఫామ్‌లో ఉన్న హైదరాబాద్, బెంగళూరు జట్లతో తదుపరి మ్యాచ్‌లు ఉండటం కోల్‌కతాకు పెద్ద సవాల్‌గా మారింది. లక్నో పరిస్థితి కూడా భిన్నంగా ఏమీ లేదు. రిషబ్ పంత్ నాయకత్వంలోని ఈ జట్టు అంచనాలను అందుకోలేకపోయింది. ఒక్క ఓటమి ఎదురైనా లక్నో టోర్నీ నుంచి అధికారికంగా తప్పుకోవాల్సి ఉంటుంది.సంక్షోభంలో ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్..ఐదుసార్లు విజేతగా నిలిచిన ముంబై ఇండియన్స్ ప్రస్తుతం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది. ఏడు మ్యాచ్‌ల్లో కేవలం రెండు విజయాలతో తొమ్మిదో స్థానంలో ఉన్న ముంబై, ప్లేఆఫ్స్ చేరాలంటే మిగిలిన ఏడు మ్యాచ్‌ల్లో కనీసం ఆరింటిలో గెలవాలి.కేవలం రెండు విజయాలతో తొమ్మిదో స్థానంలో చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో 103 పరుగుల తేడాతో ఓటమి చెందడం జట్టు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. మరోవైపు, ఢిల్లీ క్యాపిటల్స్ ప్రదర్శన అత్యంత విచిత్రంగా ఉంది. ఒక మ్యాచ్‌లో 264 పరుగులు చేసిన అదే జట్టు, తర్వాతి మ్యాచ్‌లో 75 పరుగులకే కుప్పకూలడం ఆశ్చర్యకరం. ఎనిమిది మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో ఉన్న ఢిల్లీ, ఇకపై ప్రతి మ్యాచ్‌ను నాకౌట్‌లా భావించాల్సి ఉంటుంది.

ఆయుష్ లేని లోటుతో చెన్నై సూపర్ కింగ్స్.. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఈ సీజన్ అగ్నిపరీక్షగా మారింది. యువ ఆటగాడు ఆయుష్ మాత్రే అందుబాటులో లేకపోవడం జట్టు సమతుల్యతను దెబ్బతీసింది. ఎనిమిది మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో ఆరో స్థానంలో ఉన్న చెన్నై, తదుపరి మ్యాచ్‌ల్లో ముంబై, హైదరాబాద్ వంటి బలమైన జట్లను ఎదుర్కోవాలి. సంజు శాంసన్ వ్యక్తిగత ప్రదర్శనపైనే జట్టు ఆధారపడుతుండటం ఆందోళన కలిగించే అంశం. వరుస విజయాలు సాధించకుంటే ఛాంపియన్ జట్టు లీగ్ దశలోనే ఇంటికి వెళ్లక తప్పదు.ఐపీఎల్ 2026 రసవత్తరంగా సాగుతున్న తరుణంలో, దిగ్గజ జట్లు సైతం నిలకడ లేని ప్రదర్శనతో వెనుకబడుతున్నాయి. కేవలం అద్భుతాలు జరిగితే తప్ప ఈ ఐదు జట్లు ప్లేఆఫ్స్ చేరడం అసాధ్యమని విశ్లేషకులు భావిస్తున్నారు. రాబోయే మ్యాచ్‌లు ప్రతి జట్టు భవిష్యత్తును నిర్ణయించనున్నాయి

# ఐపీఎల్ హిస్టరీలో తొలిసారి



ఐపీఎల్ చరిత్రలో ఎన్నో చిరస్మరణీయ ఘట్టాలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. కానీ, ఈ సీజన్‌లో జరగబోయే ఓ మాత్రం భారత టీ20 లీగ్ చరిత్రలో మునుపెన్నడూ చూడనిది. ఐపీఎల్‌లో తొలిసారిగా తండ్రీకొడుకుల జట్లు తలపడనున్నాయి. ఐపీఎల్ 2026 మార్చి 28న ప్రారంభం కానుంది. లీగ్ 19వ సీజన్‌లోని మొదటి భాగం ప్రస్తుతం కొనసాగుతోంది. ఈ క్రమంలో అసలు తండ్రీకొడుకుల జట్లు ఎప్పుడు తలపడతాయి? ఐపీఎల్‌లో ఆ చారిత్రాత్మక మ్యాచ్‌ను మనం ఎప్పుడు చూడబోతున్నాం? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..ఐపీఎల్‌లో తొలిసారిగా సచిన్, అర్జున్ జట్ల మధ్య పోరు..ముందుగా, ఆ తండ్రీకొడుకులు ఎవరో తెలుసుకుందాం. మనం మాట్లాడుకుంటున్నది సచిన్ టెండూల్కర్, అతని కుమారుడు అర్జున్ టెండూల్కర్ గురించి. ఐపీఎల్ 2025 వరకు, వీరిద్దరూ ముంబై ఇండియన్స్ జట్టుతో అనుబంధం కలిగి ఉన్నారు. అయితే, ఐపీఎల్ 2026లో పరిస్థితి కొంచెం భిన్నంగా ఉంది. ఈసారి, ఐపీఎల్ 2026 వేలంలో ఎల్ఎస్‌జీ (రూ+) టీం అర్జున్ టెండూల్కర్ ను దక్కించుకుంది. దీంతో ప్రస్తుతం లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో అర్జున్ భాగమయ్యాడు. మరోవైపు, సచిన్ టెండూల్కర్ మునుపటిలాగే ముంబై ఇండియన్స్‌తో అనుబంధం కొనసాగిస్తున్నాడు. తండ్రీకొడుకుల జట్టు ఏ రోజున పోటీపడుతుంది..?ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ బరిలోకి దిగగానే సచిన్, అర్జున్ ఒకరినొకరు ఢీ కొట్టనున్నారు. అయితే ఈ మ్యాచ్ ఎప్పుడు జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.. ఐపీఎల్ 2026లో మే 4వ తేదీన ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లు తొలిసారిగా తలపడనున్నాయి. అదే రోజు, ఐపీఎల్‌లో తండ్రీకొడుకులు కూడా తొలిసారిగా ఒకరినొకరు ఎదుర్కోనున్నారు. ఈ మ్యాచ్ వాంఖడే స్టేడియంలో జరగనుంది.

# మరోసారి పెరిగిన బంగారం ధరలు



బంగారం ధరలు రోజు రోజుకు మారుతున్నాయి. ఇప్పటికే దాదాపు లక్ష ఎనభై వేలకు ఎగబాకిన బంగారం ధరలు యుద్ధం నేపథ్యంలో దాదాపు 30 వేలకు పైగా దిగి వచ్చింది. దీంతో చాలా మంది బంగారం ధరలు లక్షకు చేరువ అవుతాయని అందరూ ఊహించారు. కానీ డాలర్ పుంజుకోవడంతో మళ్లీ గోల్డ్ రేట్స్ పెరగడం ప్రారంభమైంది. కాగా, ఏప్రిల్1,2026 బుధ వారం రోజున బంగారం ధరల స్వల్పంగా పెరిగింది.గుడ్ రిటర్న్స్ ప్రకారం, హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,49,510 ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజు రూ.10 పెరగడంతో నేడు బంగారం ధర రూ. 1,49,520గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ.1,37,050గా ఉండగా, నేడు ఏప్రిల్ 1న రూ. 1,37,060గా ఉంది. గుడ్ రిటర్న్స్ ప్రకారం, హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,49,510 ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజు రూ.10 పెరగడంతో నేడు బంగారం ధర రూ. 1,49,520గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ.1,37,050గా ఉండగా, నేడు ఏప్రిల్ 1న రూ. 1,37,060గా ఉంది. విజయవాడ మార్కెట్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,49,510 ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజు రూ.10 పెరగడంతో నేడు బంగారం ధర రూ. 1,49,520గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ.1,37,050గా ఉండగా, నేడు ఏప్రిల్ 1న రూ. 1,37,060గా ఉంది.విజయవాడ మార్కెట్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,49,510 ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజు రూ.10 పెరగడంతో నేడు బంగారం ధర రూ. 1,49,520గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ.1,37,050గా ఉండగా, నేడు ఏప్రిల్ 1న రూ. 1,37,060గా ఉంది.ఇక చెన్నై విషయానికి వస్తే బంగారం ధర స్వల్పంగా తగ్గింది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31, మంగళ వారం రోజున 1,49,130 గా ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజూ. రూ.10 తగ్గడంతో 1,49,120గా ఉంది.

ఇక చెన్నై విషయానికి వస్తే బంగారం ధర స్వల్పంగా తగ్గింది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31, మంగళ వారం రోజున 1,49,130 గా ఉంగా, ఏప్రిల్ 1 బుధవారం రోజూ. రూ.10 తగ్గడంతో 1,49,120గా ఉంది.అద విధంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31, మంగళ వారం రోజున 1,36,700 గా ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజూ. రూ.10 తగ్గడంతో 1,36,690గా ఉంది.అదే విధంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31, మంగళ వారం రోజున 1,36,700 గా ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజూ. రూ.10 తగ్గడంతో 1,36,690గా ఉంది.

# లోన్‌ను ముందుగానే క్లోజ్ చేస్తే సిబిల్ స్కోర్ దెబ్బతింటుందా?




అదనపు డబ్బు లభించినప్పుడు రుణాన్ని ముందుగానే పూర్తిగా చెల్లించి ముగించాలనే ఆలోచన చాలా మందిలో ఉంటుంది. జువీ×ల భారాన్ని తగ్గించుకోవడం, వడ్డీ చెల్లింపులను ఆదా చేయడం వంటి ప్రయోజనాల దృష్ట్యా ఇది మంచి నిర్ణయంగా భావిస్తారు. అయితే ఈ ప్రక్రియను ఫోర్‌క్లోజర్ అని పిలుస్తారు. ఇది క్రెడిట్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుందా అనే సందేహం తరచూ వినిపిస్తుంది. నిపుణుల ప్రకారం.. సాధారణంగా రుణాన్ని గడువు కంటే ముందే చెల్లించడం వల్ల క్రెడిట్ స్కోర్ దెబ్బతినదు. రుణాన్ని పూర్తిగా చెల్లించిన తర్వాత, రుణదాతలు మీ ఖాతాను మూసివేయబడిందిగా గుర్తిస్తారు.ఇది మీరు అప్పుబాధ్యతను పూర్తిగా నిర్వర్తించినట్లు సూచిస్తుంది. ముఖ్యంగా మీరు జువీ×లను సమయానికి చెల్లించి ఉంటే, అది మీ క్రెడిట్ ప్రొఫైల్‌కు అనుకూలంగానే ఉంటుంది. క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేసే ప్రధాన అంశం రుణాన్ని ఎప్పుడు ముగించారన్నది కాదు, దాన్ని ఎలా నిర్వహించారన్నదే. అంటే, గతంలో చెల్లింపుల్లో ఆలస్యం లేదా డిఫాల్ట్‌లు ఉంటే, అవి మీ క్రెడిట్ రిపోర్ట్‌లో కొనసాగుతాయి. కాబట్టి ముందుగానే లోన్ క్లోజ్ చేసినా, పాత తప్పులు స్వయద్దు చేయబడ్డాయి. వ్యక్తిగత అవసరాల కోసం తీసుకున్న రుణాలపై బ్యాంకులు లేదా చీదీఖీజలు ఇకపై ఈ ఛార్జీలు విధించలేవు. దీంతోపైన మార్పు ఏమిటంటే, 2026 జనవరి 1 నుంచి ఫ్లోటింగ్ రేట్ రుణాలపై ఫోర్‌క్లోజర్ లేదా ప్రీపేమెంట్ ఛార్జీలు రద్దు చేయబడ్డాయి. వ్యక్తిగత అవసరాల కోసం తీసుకున్న రుణాలపై బ్యాంకులు లేదా చీదీఖీజలు ఇకపై ఈ ఛార్జీలు విధించలేవు. దీంతో రుణగ్రహీతలకు ముందుగానే లోన్ ముగించడం మరింత సులభమైంది.అధిక వడ్డీ రేటు ఉన్న రుణాల విషయంలో ఫోర్‌క్లోజర్ ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుంది. దీని ద్వారా భవిష్యత్తులో చెల్లించాల్సిన వడ్డీ తగ్గుతుంది. అంతేకాకుండా, జువీ× భారం తగ్గడం వల్ల నెలవారీ ఖర్చుల్లో సౌలభ్యం కూడా కలుగుతుంది. మొత్తం చూస్తే లోన్‌ను ముందుగానే ముగించడం సాధారణంగా సరైన ఆర్థిక నిర్ణయంగా పరిగణించబడుతుంది. క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం ఉండే అంశం రుణ చెల్లింపుల క్రమశిక్షణ మాత్రమే, గడువు ముందు క్లోజ్ చేయడం కాదు.

# స్టాక్‌లను ఎంపిక చేసుకునే విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చారు



ఇంట్రాడే ట్రేడింగ్ మార్కెట్‌లోకి ప్రతిరోజూ వేలాది మంది కొత్త ట్రేడర్‌లు ప్రవేశిస్తున్నారు. వీరికి ఏ స్టాక్‌లను ఎంచుకోవాలో, ఎప్పుడు ఎంటర్ అవ్వాలి, ఎప్పుడు ఎగ్జిట్ అవ్వాలి, స్టాప్ లాస్ ఎక్కడ పెట్టాలి అనే విషయాలపై స్పష్టత ఉండదు. ఈ అంశాలపై బిజినెస్ నిపుణులు కీలక సలహాలు అందించారు. కొత్త ట్రేడర్‌లు డీమ్యాట్ అకౌంట్ ఓపెన్ చేసిన తర్వాత సరైన మార్గదర్శకత్వం లేక గందరగోళానికి గురవుతారని, అటువంటి వారికి సరైన స్టాక్ ఎంపిక విధానం చాలా ముఖ్యమని వాళ్లు అన్నారు.ఇంట్రాడే ట్రేడింగ్‌కు స్టాక్ ఎంపికలో ప్రధాన పారామీటర్‌గా వాల్యూమ్‌ను చూడాలన్నారు. వాల్యూమ్ అంటే కొనాలన్నా, అమ్మాలన్నా సులువుగా జరిగే లిక్విడిటీ అని అర్థం. మార్కెట్ పెరిగినా, తగ్గినా వాల్యూమ్ ట్రేడ్ కావాలి. మిలియన్స్, క్రోర్స్, లక్షల సంఖ్యలో జరిగే పెద్ద వాల్యూమ్ ఉన్న కంపెనీలను ఇంట్రాడే కోసం ఎంచుకోవాలి. వాల్యూమ్ ఎక్కువగా ఉండే స్టాక్‌లను గుర్తించడానికి, బీఎస్ఈ వెబ్‌సైట్‌లోని సెన్సెక్స్ 30 కంపెనీలు, నిఫ్టీ 50 కంపెనీలను పరిశీలించాలని సిఫార్సు చేశారు. ఈ 30, 50 కంపెనీలు మార్కెట్‌లో అధిక లిక్విడిటీ, వాల్యూమ్‌ను కలిగి ఉంటాయని, ఇవి మార్కెట్ ఇంజిన్ల వంటివని ఆయన పేర్కొన్నారు. కాబట్టి, ఇంట్రాడే ట్రేడింగ్ చేయాలనుకునే వారు ఈ కంపెనీల నుంచి స్టాక్‌లను ఎంచుకోవచ్చు.స్టాక్‌లను ఎంపిక చేసుకునే విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చారు. మార్కెట్ ఉదయం 9:15 గంటలకు ఓపెన్ అయినప్పటికీ, 9:00 గంటలకు ప్రీ-ఓపెన్ మార్కెట్ ఉంటుందని తెలిపారు. బీఎస్ఈ సెన్సెక్స్‌కు వెళ్లి, 9:00 గంటలకు ప్రీ-ఓపెన్ మార్కెట్‌లో గ్రీన్(పాజిటివ్) రంగులో ఉన్న స్టాక్‌లను గమనించాలి. ఏవైతే టాప్ గెయినర్‌లుగా ఉంటాయో వాటిని రాసుకోవాలని సూచించారు. ఉదాహరణకు, ఒకరోజు టాటా స్టీల్ 9:00 గంటలకు టాప్ గెయినర్‌గా ఉంటే, 3:30 గంటల వరకు కూడా అదే స్థానంలో ఉండే అవకాశం ఉందని ఆయన ఉదాహరించారు.9:15 తర్వాత ఈ స్క్రిప్ట్‌లను పరిశీలించడం, అలాగే రోజు చివరి వరకు వాటి కదలికలను గమనించడం ద్వారా ట్రేడర్‌లు అనుభవాన్ని పొందుతారు. ప్రీవియస్ క్లోజ్, ఓపెనింగ్ ప్రైస్, లో ప్రైస్‌లను పరిశీలించడం ద్వారా స్టాక్ కదలికలను అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకు, టాటా స్టీల్ నిన్న రూ. 1103.50 వద్ద క్లోజ్ అయితే, ఈరోజు రూ. 1124 వద్ద ఓపెన్ అయ్యి, రూ. 1115.35 లోకి వచ్చిందని వివరించారు. ఈ కదలికలను అర్థం చేసుకోవడం ట్రేడింగ్‌కు ముఖ్యమని తెలిపారు. ఎంటర్ అవ్వడం, ఎగ్జిట్ అవ్వడం, స్టాప్ లాస్ పెట్టడం వంటివి ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లలో సులువుగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. మొత్తం మీద, అధిక వాల్యూమ్ ఉన్న, ప్రముఖ కంపెనీల స్టాక్‌లను పరిశీలించడం, ప్రీ-ఓపెన్ మార్కెట్‌లో వాటి పనితీరును గమనించడం ద్వారా బిగినర్‌లు ఇంట్రాడే ట్రేడింగ్‌లో విజయవంతంగా స్టాక్‌లను ఎంచుకోవచ్చని తెలిపారు.

## పూరి జగన్నాథ్ పరిచయం.. నా లైఫ్‌కు టర్నింగ్ పాయింట్..



టాలీవుడ్ ఇండస్ట్రీలో సంగీత దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు రఘు కుంచె. కానీ చాలా కాలంగా ఇండస్ట్రీలో ఆయన సైలెంట్ అయిన సంగతి తెలిసిందే. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తెలుగు చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌కు మారిన తర్వాత కూడా సంగీత పరిశ్రమ మాత్రం చెన్నై కేంద్రంగానే కొనసాగిందని రఘు కుంచె తన ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు. చెన్నైలో అవకాశాల కోసం వెళ్లాల్సి రావడం, స్థానిక కళాకారులకు తక్కువ ప్రాధాన్యత లభించడం వంటి సవాళ్లను ఆయన వివరించారు. ఈ పరిస్థితుల్లో జెమినీ టెలివిజన్ ప్రారంభం ఆయనకు కొత్త ద్వారాలు తెరిచింది. జీకే మోహన్ పరిచయంతో "యువర్స్ లవింగ్లీ" కార్యక్రమానికి యాంకర్‌గా మారిన రఘు, దాదాపు పదేళ్ల పాటు మంచి పేరు సంపాదించుకున్నారు. ఆ సమయంలో ఎక్కువ మంది మహిళా యాంకర్లు ఉండగా, రఘు ఒక మేల్ యాంకర్‌గా ప్రత్యేక గుర్తింపు పొందారు. కెమెరామెన్ సుధాకర్, మధు పర్చా, శ్రీధర్ వంటి సాంకేతిక నిపుణుల సహకారంతో ఆయన ఇమేజ్ మరింత పెరిగిందని చెప్పారు."యువర్స్ లవింగ్లీ" కార్యక్రమానికే సంగీత దర్శకుడిగా తన మొదటి పాటను కంపోజ్ చేసిన రఘు, దానిని చంద్రబోస్ గారు రచించారని తెలిపారు. "క్షేమమా స్నేహం" పల్లవితో సాగే ఆ పాట అప్పట్లో ఎంతో మందిని అలరించిందని, ఇప్పటికీ చాలా మంది ఆ పాటను గుర్తుంచుకోవడం తన కెరీర్‌కు ఎంతో తోడ్పడిందని ఆయన పేర్కొన్నారు.

## 20 ఏళ్ల 'పోకిరి'..



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు, డ్యాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం 'పోకిరి'. సరిగ్గా 20 ఏళ్ల క్రితం 2006 ఏప్రిల్ 28న ఈ సినిమా విడుదలైంది. మొదటి రోజు నుంచే రికార్డుల వేట మొదలు పెట్టింది. అప్పటివరకు తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఉన్న అన్ని రికార్డులను తిరగరాసేసింది. 200లకు పైగా కేంద్రాల్లో 100 రోజులు, 15 కేంద్రాల్లో 200 రోజుల పాటు ప్రదర్శించబడిన మొదటి తెలుగు చిత్రంగా పోకిరి నిలిచింది. కేవలం రూ.12 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం దాదాపు రూ. 40 కోట్లకు పైగా షేర్ సాధించింది. తద్వారా ఈ షేర్ సాధించిన తొలి తెలుగు చిత్రంగా పోకిరి రికార్డులకు ఎక్కింది. ఈ సినిమాలో మహేష్ సరసన ఇలియానా హీరోయిన్ గా నటించింది. అలాగే ప్రకాశ్ రాజ్, నాజర్, ఆశిష్ విద్యార్థి, షయాజీ షిండే, బ్రహ్మానందం, అలీ, వేణు మాధవ్, సత్య ప్రకాశ్, సుబ్బరాజు, మాస్టర్ భరత్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. ఇక పోకిరి సినిమాలో హైలెట్ అంటే మహేష్ పోషించిన పండుగాడు పాత్రనే అని చెప్పుకోవచ్చు. తన దైన శైలిలో మహేష్ బాబు చెప్పిన డైలాగులు, మేనరిజమ్స్ కు ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు.ఇదిలా ఉంటే పోకిరి సినిమా కథ రాసుకున్నప్పుడు తొలుత మహేశ్‌ని అనుకోలేదట పూరి జగన్నాథ్. మాస్ మహారాజ రవితేజని దృష్టిలో పెట్టుకొని ఈ స్టోరీని రెడీ చేశాడట. అయితే అప్పటికే రవితేజ చేతిలో పలు సినిమాలు ఉండడంతో పోకిరి సినిమాను చేయలేకపోయాడట రవితేజ. దీంతో సీన్ లోకి మహేశ్ ఎంట్రీ ఇచ్చేశారట. అలాగే ఈ సినిమాకు 'ఉత్తమ్ సింగ్.. సన్నాఫ్ సూర్య'అని టైటిల్‌ను పూరి ఫిక్స్ చేసుకున్నాడట. అయితే రవితేజ తప్పుకోవడం వల్ల టైటిల్‌తో పాటు కథలో కొన్ని మార్పులు చేసి పోకిరి అనేపోకిరి సినిమాకు హీరోయిన్‌గా ఇలియానా కూడా ఫస్ట్ చాయిస్ కాదు. తొలుత ఈ చిత్రానికి హీరోయిన్‌గా సూపర్ హీరోయిన్ అయేషా టాకియాను సంప్రదించారట. కానీ ఎందుకో ఆమె ఒప్పుకోలేదట. అలాగే బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్‌ని తీసుకున్నాక షూటింగ్‌కి రెడీ అవుతున్న సమయంలో ఆమె కూడా హ్యాండించిందట. దీంతో చివరి నిమిషంలో ఇలియానాను సంప్రదిస్తే ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందట. మొత్తానికి పోకిరి లాంటి బ్లాక్ బస్టర్ సినిమాను మిస్ చేసుకున్న వీరు అన్ లక్కీ అని చెప్పవచ్చు.



## ఆ హీరోని నేను చిన్నప్పటి నుంచి చూస్తున్నా

ప్రముఖ నటుడు దర్శకుడు రవి బాబు త్వరలోనే రేజర్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో రవిబాబు మాట్లాడుతూ.. తన కెరీర్, తోటి నటులతో అనుభవాలు, సినిమా పరిశ్రమలోని కొన్ని ధోరణులపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ముఖ్యంగా, సూపర్ స్టార్ మహేష్ బాబు వ్యక్తిత్వం గురించి, అలాగే సినిమా ఆడియో లాంచ్‌ల పట్ల తనకున్న తీవ్ర వ్యతిరేకత గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా ఉన్నాయి. మహేష్ బాబుతో కలిసి 'మురారి' చిత్రంలో పని చేసిన అనుభవం గురించి అడిగినప్పుడు, రవి బాబు మహేష్‌ను ప్రశంసించారు. చాలా కూల్ గా ఉంటాడు.. నాకు మహేష్ చిన్నప్పటి నుంచి తెలుసు. మా ఎదురింట్లోనే ఉండేవాడు," అని ఆయన గుర్తు చేసుకున్నారు. మహేష్ బాబు చాలా సరదాగా, నిరాడంబరంగా, క్యాజువల్‌గా ఉంటారని, "ఆ పెద్ద స్టార్ నేను" అనే వైఖరి ఆయనలో ఏమాత్రం కనిపించదని రవి బాబు వెల్లడించారు. ఆయన ఎప్పుడూ చాలా మామూలుగానే ఉంటారని, ఒక మంచి వ్యక్తిగా, మంచి మనిషిగా మహేష్‌ను ప్రశంసించారు రవిబాబు.అలాగే ఆడియో లాంచ్‌లు లేదా ఇతర సినిమా ప్రచార కార్యక్రమాలకు తాను హాజరుకానని రవి బాబు తెలిపారు. వాటిని చాలా బోరింగ్‌గా, ఉక్కిరిబిక్కిరి చేసే విధంగా భావిస్తానని పేర్కొన్నారు. తాను అసలు జన సమూహాల్లోకి వెళ్లే రకం కాదని, ఒక పెళ్లిలో 500 మంది ఉంటే భోజనం కూడా చేయకుండా వచ్చేస్తానని తన వ్యక్తిత్వాన్ని వివరించారు. ఆడియో లాంచ్‌లు తనను ఒక బందీగా కూర్చోబెట్టి, స్వీయ ప్రచార ప్రక్రియలా అనిపిస్తాయని రవి బాబు అభిప్రాయపడ్డారు. అక్కడ యాంకర్లు సోషల్ మీడియాలో వ్యక్తిని అనౌన్స్ చేయడం, వారి ఏ వీలు ప్లే చేయడం వంటభవిష్యత్తులో అసలు ఆడియో రిలీజ్ ఫంక్షన్లే ఉండకపోవచ్చని, అవి ఒక వృథా అని చాలావి అసలు సంగీతానికి సంబంధించినవి కావని ఆయన అన్నారు.ఆడియో ఫంక్షన్లు సంగీతం గురించి జరగాలి కానీ, అక్కడ ఆడియో సిస్టమ్‌లు, ఎల్‌ఈడీ స్క్రీన్లు, వీలు ప్లే చేయడం వంటివి అసలు సంగీతానికి సంబంధించినవి కావని ఆయన అన్నారు.ఆడియో ఫంక్షన్లు సంగీతం గురించి జరగాలి కానీ, అక్కడ ఆడియో సిస్టమ్‌లు, ఎల్‌ఈడీ స్క్రీన్లు, డ్యాన్సర్‌లు వంటి వాటికే ప్రాధాన్యత ఉంటుందని, అది కేవలం ప్రచార కార్యక్రమంలాగే ఉంటుందని ఆయన విమర్శించారు. అందుకే తన సినిమాల ఆడియో ఫంక్షన్లకు కూడా తాను వెళ్లనని రవి బాబు స్పష్టం చేశారు. భవిష్యత్తులో అసలు ఆడియో రిలీజ్ ఫంక్షన్లే ఉండకపోవచ్చని, అవి ఒక వృథా అని చాలా మంది భావిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక పాట బాగుంటే దానంతట అదే ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని, హడావిడి చేయాల్సిన అవసరం లేదని రవి బాబు చెప్పుకొచ్చారు.



## వేణుస్వామి, ప్రవీణ వస్తారు.. మాట్లాడుకుందాం రా..!

మ్యారేజ్ ముసుగులో మనీ ట్రాప్.. బిగ్‌బాస్ ఫేమ్ అషు రెడ్డి వర్సెస్ టెక్కీ ధర్మేంద్ర వివాదంలో ట్విస్ట్‌ల మీద ట్విస్టులు తెరపైకి వస్తున్నాయి. అషురెడ్డి అండ్ ఫ్యామిలీ తనను నిండా ముంచేశారని ధర్మేంద్ర సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించారు. ధర్మేంద్ర తండ్రి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు ఫైలయింది. రేపోమాపో అషురెడ్డి సహా ఆమె తల్లికి నోటీసులు ఇవ్వనున్నారు పోలీసులు. అషు రెడ్డి ఎపిసోడ్‌లో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. సెటిల్‌మెంట్ కోసం చీ=× ధర్మేంద్రకు ప్రతిపాదనలు పంపింది అషు. ఆ ఫోన్‌కాల్ ఆడియో రికార్డు ఇప్పుడు వైరల్ అవుతోంది.. అసలు, ఆ ఆడియోలో ఏముంది?. ధర్మేంద్ర అలియాస్ వెంకట్‌కి అషు ఇచ్చిన సెటిల్మెంట్ ఆఫర్ ఏంటో ఇప్పుడు చూద్దాం..

అషురెడ్డి ఫోన్‌కాలఆడియో రికార్డు.ఇద్దరం కలిసి మాట్లాడుకుందామంటూ చీ=× ధర్మేంద్రకు అషు ప్రతిపాదన చేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే.. సెటిల్మెంట్ ఆఫర్‌ను ధర్మేంద్ర ముందు ఉంచింది అషురెడ్డి.. పెద్ద మనుషుల మధ్య మాట్లాడుకుందాం.. తన తరఫున వేణుస్వామి, సీరియల్ నటి ప్రవీణ అక్క వస్తారని చెప్పుకొచ్చింది. లేదంటే, మనమిద్దరమే కలిసి కూర్చొని సెటిల్ చేసుకుందామంటూ మరో ఆఫర్ ఇచ్చింది అషురెడ్డి. మే వరకు టైమిస్తే కోటిన్నర రూపాయలు ఇచ్చేస్తానన్న అషు.. మిగతా డబ్బును లైఫ్‌లో సెటిలైయ్యాక ఇస్తానంటూ చెప్పింది. అయితే, ఈ వివాదంలోకి తన తల్లిని, అక్కను లాగొద్దంది అషురెడ్డి.. లేదు.. కుదరదు అంటే వేధింపుల కేసు పెడతానని ధర్మేంద్రను హెచ్చరించింది అషు.. అదే సమయంలో నీ ముఖం మళ్లీ చూడాలనుకోవడంలేదు.. దీని గురించి మాట్లాడాలనుకోవడం లేదంటూ చెప్పుకొచ్చింది అషురెడ్డి..

అషు రెడ్డి ఆడియో..హైకోర్టును ఆశ్రయించిన అషు రెడ్డి..మరోవైపు, తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది అషురెడ్డి.. తన వివరణ తీసుకోకుండానే కేసు నమోదు చేశారని పిటిషన్ దాఖలు చేసింది. పెళ్లి పేరుతో తనను మోసంచేసి 9 కోట్ల 8 లక్షలు తీసుకుందన్న ధర్మేంద్ర ఫిర్యాదుతో కేసు నమోదైంది. లోన్లు తీసుకొని మరీ అషు౯ ండ్డి కోసం ఖర్చుచేశానన్నాడు ధర్మేంద్ర.. వారం కిందట నమోదుకాగా.. కేసు కొట్టివేయాలంటూ హైకోర్టుకు వెళ్లింది అషురెడ్డి..

## ఇండస్ట్రీని ఏలిన స్టార్ హీరో అతడు.. ఫెయిల్ కావడానికి కారణం ఇదే..



టాలీవుడ్ ఇండస్ట్రీలో నటుడు, నిర్మాతగా గుర్తింపు తెచ్చుకున్నారు మురళి మోహన్. అలాగే రియల్టర్, రాజకీయ నాయకుడిగా పలు రంగాలలో అపారమైన విజయాన్ని సాధించారు. తెలుగు సినీ పరిశ్రమలో తన సుదీర్ఘ ప్రస్థానం, విజయ రహస్యాలు, ఇతర నటులు ఎదుర్కొన్న సవాళ్లను పంచుకున్నారు. సినీ రంగంలో ఆర్థిక క్రమశిక్షణ ప్రాముఖ్యతను తెలియజేశారు. రామారావు, నాగేశ్వరరావు, కృష్ణ వంటి దిగ్గజాల కాలం నుంచి నేటి వరకు పరిశ్రమలో ఎంతోమంది విజయం సాధించారని, అయితే హరనాథ్, రాజబాబు వంటి కొందరు నటులు వ్యక్తిగత నిర్ణయాలు, ఆర్థిక నిర్వహణ లోపాలతో ఇబ్బందుల పాలయ్యారని మురళీ మోహన్ గుర్తుచేసుకున్నారు. "ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఎలా ఉండాలి, ఎలా ఉండకూడదు" అనేది ఈ అనుభవాల నుండి తాను నేర్చుకున్నానని తెలిపారు. గత తరంలో జరిగిన పొరపాట్లను నేర్చుకుని, తర్వాతి తరం హీరోలు ఆర్థికంగా ఎంతో క్రమశిక్షణతో వ్యవహరిస్తున్నారని, సంపాదించిన డబ్బును ఎలా పెట్టుబడి పెట్టాలో, ఎలా సురక్షితంగా ఉండాలో వారికి తెలుసని ఆయన పేర్కొన్నారు.

## 42 ఏళ్ల వయసులో నటుడిగా మారా..



ప్రముఖ రచయిత, నటుడు గొల్లపూడి మారుతీరావు.. తెలుగు సినిమా పై చెరగని సంతకం చేశారు ఈ దిగ్గజ నటుడు. ఎన్నో సినిమాలు, వైవిధ్యమైన పాత్రలు చేసి ప్రేక్షకుల మనసులో స్థానం సంపాదించుకున్నారు గొల్లపూడి మారుతీరావు. మొదట రచనా రంగంలో తనదైన ముద్ర వేసిన ఆయన, నటనకు మారిన తర్వాత ఎదురైన అనుభవాలను గతంలో ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. నటన అనేది రచన కంటే సులువైన మార్గమని, ఇది తనకు ఎక్కువ పాపులారిటీని, ఆర్థిక ప్రయోజనాలను తెచ్చిపెట్టిందని గొల్లపూడి మారుతీరావు తెలిపారు. తన రచనా ప్రస్థానంలో ఎన్నో విజయాలు సాధించిన మారుతీరావు, నటనలో సులభంగా విజయం సాధించడం గురించి మాట్లాడారు. కె. విశ్వనాథ్ నటించిన తొలి చిత్రం -శుభసంకల్పం- కు, అలాగే ఆయన దర్శకత్వం వహించిన తొలి చిత్రం -ఆత్మగౌరవం- కు తానే రచయితనని ఆయన సగర్వంగా ప్రకటించారు. ఈ చిత్రాలు తన కెరీర్‌లో మైలురాళ్ళని ఆయన పేర్కొన్నారు. నటనలోకి ప్రవేశించిన తర్వాత పాత్రల


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com